# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293280, 2293206, 9299656267

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 37 సంచిక 3

పేజీలు 40

నవంబర్ 2017

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

**ఈ సంచికలో ............................ ....... పేజీ**

భద్రవాక్యం ........ 2

శ్రీబాబూజీ ఉవాచ........ 3

అమ్మమాట........ 7

నొప్పింపక - తానొవ్వక ........ 10

కార్తీకమాస విశిష్ఠత ........ 13

త్రిపురా రహస్యం ........ 15

సత్సంగ మహాత్మ్యం ........ 17

దాన ప్రభావం ........ 19

శివుని కథలు ........ 20

జ్ఞాన భూమికలు ........ 23

యోగవాశిష్ఠము ........ 25

శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు........ 27

పరిప్రశ్న ........ 28

బాబూజీతో అనుభవాలు ........ 30

శ్రీకృష్ణకర్ణామృతము........ 32

హూయికే గురునిష్ఠ ........ 33

శ్రీ పరమానందయ్య శిష్యులు........ 35

సమర్థ సద్గురునాథుని దివ్యచరిత్ర..... 37

విష్ణు కథలు- మీరాబాయి........ 39

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

**ఏ తస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణిచ।**
**ఖం వాయుర్జ్యోతి రాపఃపృథ్వీ విశ్వస్యధారిణీ ॥**

(కైవల్యోపనిషత్ శ్లో ॥ 15)

మానవుడు కాలిబాటలో నడచినా, ఏదైనా వాహనంలో పయనించినా బాట సరిగా లేనప్పుడు, వాహనం ఎంత ఖరీదుగలదైనా నిరుపయోగమే కదా! నీరులేని ఎడారిలో నావ వలన ఏం ప్రయోజనం? అలాగే ఎంత మధురగానమైనా చెవిటివాడు ఆస్వాదించగలుగుతాడా? గ్రుడ్డివాడు గ్రంథపఠనం చేయలేడు కదా! ఇలా ఎన్నో చెప్పుకోవచ్చు. అదేవిధంగా పరమాత్మ తత్త్వం అనుభవించడానికి తగిన క్షేత్రం కావాలి.

సృష్టిలో సమస్త జీవకోటికి ఆధారభూతుడైన పరమాత్మ నుండే దేహమనోబుద్ధులు ఉద్భవించిన విషయము విదితమే కదా! అయితే వాటి ద్వారా అనుభూతులు పొందాలంటే క్షేత్రం తప్పనిసరి. పరమాత్మ నుండి ఆవిర్భవించిన పంచభూతాలు, పంచీకృతమై విషయ ప్రపంచం అనగా జగత్తుగా రూపొందింది. పంచభూతాల పరస్పర సమ్మేళనం, విషయ ప్రపంచం. మనస్సులోని భావనలను, బుద్ధిలోని ఆలోచనలను తీర్చిదిద్దటానికి సామాగ్రిగా ఉన్నాయి. సృష్టి యావత్తుకి ఆధారభూతమై వివిధ కార్యనిర్వహణలకు తోడ్పడే ఉపాదాన కారణము ఒక్కటే సుమా!

దేహంలోని సమస్త క్రియలకు ప్రాణం అవసరం. అయితే బాహ్య విషయాలను గ్రహించి, దానికి తగిన ప్రతిక్రియ జరిపేది మనస్సే. ప్రాణానికి, మనస్సుకి, జ్ఞానేంద్రియాలకు, కర్మేంద్రియాలకు ఉపాదాన కారణము ఆత్మయే. మనస్సులో భావాలు ఉద్భవిస్తాయి. బుద్ధిలో ఆలోచనలు కలుగుతాయి. అయినా అవి క్రియారూపం దాల్చాలంటే క్షేత్రం కావాలి. మానవుని దేహం అటువంటి క్షేత్రం. కాబట్టి మనకు ప్రసాదించిన క్షేత్రాన్ని సద్వినియోగం చేసుకుని మన జీవిత పరమార్థము ఏమిటో తెలుసుకొనుటయే మన జన్మ రహస్యము అని గుర్తించాలి.

# శ్రీబాబూజీ ఉవాచ

- పరాశర ప్రసాద్

శ్రీ బాబూజీ మహరాజ్ భక్తులకు బోధచేస్తూ "మీరంతా మీమీ స్వధర్మ బాధ్యతలను విస్మరించి ఇలా నాతో కాలాన్ని గడపటం నేను ఎన్నడూ సమ్మతించను. మీకు భగవంతుడు ప్రసాదించిన శక్తికొలది మీరు చేసే ఉద్యోగాలుగానీ, వ్యాపారాలు గానీ, వ్యవసాయంగానీ ఏ ధర్మమైతే మీరు నిర్వహించవలసిఉందో దానిని సక్రమంగా చిత్తశుద్ధితో నిర్వహిస్తూ మీ మనస్సుని ఇక్కడ ఉంచండి. మీరు ఎక్కడ ఉన్నా, నా ఆశీస్సులు మీకు అందుతాయి. అందులో సందేహము లేదు. నాకు కూడా భగవానుడు ఒక కర్ణేంద్రియాన్ని ఇచ్చాడు కదా! ఇక్కడ ఉన్న మీ అందరి మనస్సులో గుసగుసలు నాకు వినపడతాయి.



నాకోసం వచ్చే వారిలో చాలామంది భౌతిక దృష్టితో, కోర్కెలతో వచ్చేవారే తప్ప, తత్త్వవిచారణ కోసం గానీ, ఆధ్యాత్మిక చింతనకోసం గానీ వచ్చేవారు చాలా తక్కువ. తండ్రి తాపత్రయాన్ని కాదనలేక నా దర్శనం కోసం వచ్చి ఎంతో భక్తి నటిస్తూ ఉండేవారున్నారు. వారిని తేలికగా నేను గుర్తించగలను. ఇక్కడే ఇంకొక వ్యక్తి ఉన్నాడు. ఎంతో వినయ విధేయతలను ప్రదర్శిస్తాడు. అదంతా భక్తి అనుకుంటారు మీరు. అది అతని మనసుకి తెలుసు. నాకు తెలుసు. అతని కొడుకు ఇంటర్ పరీక్షవ్రాశాడు. ఇంకా రిజల్ట్ రాలేదు. నేనేమి చేయగలను చెప్పండి? రిజల్ట్ వచ్చిన తరువాత వస్తే నేనేమైనా సలహా ఇవ్వగలుగుతాను కానీ ఇప్పడు నేనేమి చేయగలను? ఇంకొకాయన ఉన్నాడు. వయస్సు మీదపడింది. ఎప్పడు కాలం తీరిపోతుందో చెప్పలేం. కొంత అనారోగ్యంగా కూడా ఉంది. ఇక్కడ ఆశ్రమంలో ఉండి తీర్థప్రసాదాలు తీసుకుంటే నీకు స్వస్థత చేకూరుతుంది, ఆశ్రమంలో అన్నీ సౌకర్యంగా ఉండేలాగా ఏర్పాట్లు చేస్తాను అని నేను అంటే, 'బాబుగారు!

మీకు తెలియనిది ఏముంది?" అంటాడు. కొట్లోకూర్చోవడానికి కాళ్ళు నొప్పలూ ఉండవు, కీళ్ళనొప్పలూ ఉండవు, కాని ప్రార్ధనలో కూర్చోమంటే కాళ్ళనొప్పలు అంటారు. ఇక్కడే ఇంకొక వ్యక్తి ఉన్నాడు. ఉద్యోగం చేస్తున్నావుకదా ఆ చెవిపోగులు ఎందుకు? తీసివేయరా అంటే నాకు ఇలానే బాగుంటుంది బాబుగారూ అంటాడు, ఆ చెవులపోగులు తీయడు అది అతని సంస్కారం అనుకోండి. ఇలా ఉంటాయి మా తిప్పలు. మహాత్ములు ఎంత బోధిస్తే మాత్రం మానవులు వారిమాట వింటారా?

ఈ విధంగానే జీవితకాలమంతా వ్యర్థము చేసుకుంటారు. చివరకి వీళ్ళందరి ఎక్కౌంటు చూసేవాడు పైన ఉన్నాడు. వాడు తప్ప లెక్కవేయడు గదా! కాబట్టి అన్నీ సవ్యంగా ఉన్నప్పడే జాగ్రత్త వహించాలి. పూర్వకాలంలోనే నేను ఎంతోహాయిగా వుండేవాడిని. నేను ఎవరికీ దొరికేవాణ్ణికాదు. ఎక్కడైనా ఏకాంతముగా కూర్చుని హాయిగా ధ్యానం చేసుకునేవాడిని. చాలా శాంతిగా వుండేది. నేను చాలా రహస్యంగా సంచరించేవాడిని. ఎంత రహస్యంగా ఎక్కడికి వెళ్ళినా భక్తులంతా అక్కడికి చేరుకునేవారు.

కాల వ్యవధితో నిమిత్తం లేకుండా అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకుని నాతోనే ఉండేవారు. 'మమ్మల్ని బాబుగారు ఉండ'మన్నారు అని చెప్పేవారు. పాపం ఆ ఇంటివారు వచ్చినవారందరికీ నాకు చేసిన సేవగా భావించి సేవచేసేవారు. కొంతమంది నిర్మొహమాటంగా మాకు ఇదికావాలి, అదికావాలి అని వేధించేవారు కూడా, నేను అప్పడప్పడు భక్త సమావేశంలో మనం వచ్చినపని అయిపోయింది. ఇక అంతా ఎవరిళ్ళకువాళ్ళు వెళ్ళవచ్చునని హెచ్చరించినా దీని తస్సాదియ్యా! ఎవ్వరూ కదిలేవారు కాదు. వీరంతా భక్తులు కదా! అందువలన భక్తులు బాధపడిపోతారేమోనని ఇంటివారు వారికి సేవలందించేవారు. ఆనాటి అన్నదానమే నేడు మన భక్తుల కుటుంబాలలో చాలామందిని కాపాడుతోంది.

ఇటువంటి సందర్భాలను పురస్కరించుకుని కొంతమంది కపటభక్తులు నా మెప్పకోసమని పూజలు నిర్వహించేవారు. అటువంటి వారు తటస్థపడినప్పడు నేను మా అమ్మని ప్రార్థించే వాడిని. అమ్మా జగజ్జననీ! ఈ పూజ నీకే చెందుతుంది. దీనిని అందుకోవమ్మా! అని

నేను దేహభావన మరచి గురకపెట్టి నిద్రపోయేవాడిని. అందరూ బాబుగారు నిద్రపోతున్నారు అనుకునేవారు. పూర్వాశ్రమంలో డా॥ శేషగిరావుగారు, చిరంజీవి రాజుగారు నాకు అంగరక్షకులుగా వుండేవారు. వారు పరమ భక్తులు. నాకు చతుర్విధ శుశ్రూషలు చేస్తూ నాకోసం ఏదైనా చేసేవారు. వారు ఎల్లప్పుడూ నాతోనే ఉండేవారు. అందువలననే వారు పొందవలసిన స్థితినే పొందారు. ఆ పరమభక్తుల అభ్యర్థనను కాదనలేక భక్తులుపడే ఇబ్బందులను చూడలేక చివరికి ఆశ్రమ స్థాపనకు అంగీకరించాను. అప్పుడు తేలిపోయాయి. ఏవి గట్టి గింజలో, ఏవి తప్పలో. గట్టిగింజలన్నీ నా పాదాలచెంతకు చేరాయి. తప్పలన్నీ ఎగిరిపోయాయి.

నేను తరుచుగా శ్రీశైలం సందర్శించేవాడిని. శ్రీశైలంలో వుండగా ఒక సంఘటన జరిగింది. శ్రీశైలంలో అప్పటి రోజులలో వసతి సౌకర్యం సరిగా ఉండేది కాదు. నేను ధ్యానసమయంలో ఆ విషయం గురించి విచారణ చేసేవాడిని. అయ్యో! భక్తులంతా ఇబ్బంది పడుతున్నారే! అనే ఆలోచన వచ్చేసరికి శ్రీశైల మల్లిఖార్జునుడు తన హృదయాన్ని చూపించి నన్ను నమ్మిన వారందరికీ ఇదే స్థానము అన్నట్లుగా అనుభూతిని కల్గించారు. ఆ విషయాన్ని డా॥ శేషగిరిరావు గారితో నేను చెబుతుండగా మాతోనే ఉన్న కోనసీమ పండితుడు ఒకాయన విని నామీద ప్రశ్నల వర్షం కురిపించారు. చివరికి నేను ఆయనను ఒకేఒక ప్రశ్న అడిగాను. “మీరు బ్రాహ్మణులా! ఆ విషయం మీకెలా తెలుసు? మీ నాన్నగారు చెప్పి ఉండవచ్చు. మీ నాన్నగారికి మీ తాతగారు చెప్పి వుంటారు. అంతేగాని పుట్టుకతో మీరు బ్రాహ్మణులని తెలుసుకోలేరుకదా! అయినా మీరు ప్రచండ మహాపండితులు కదా! అన్ని శాస్త్రాలు తెలిసినవారు. మీకొక విషయం మనవి చేస్తాను. భగవద్గీతలో కృష్ణ భగవానుడు స్పష్టంగా సెలవిచ్చాడు. ‘చాతుర్వర్ణం మయాసృష్టం గుణకర్మవిభాగశః’ అని దీని అర్థం మీకు తెలుసుకదా! వర్ణాశ్రమ ధర్మాలు వారివారి గుణాలనుబట్టి నిర్ణయింపబడ్డాయి అని కదా అర్థం. ఇంకా శాస్త్రం ఏమని చెబుతోంది? బ్రాహ్మణుడు సత్వగుణం కలిగి వుండాలి. వారికి శమము, దమము తప్పనిసరి. అంటే ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండాలి. వారు తపస్సంపన్నులై వుండాలి. వారికి వివేకము, ఓర్పు,

జ్ఞానము, విజ్ఞానము వుండి దానిని ఇతరులకు అందజేయగలగాలి. అంత ఎందుకు? బ్రహ్మనిష్ఠ కలిగినవారే బ్రాహ్మణులు, వారు సాత్త్వికాహారమును తీసుకుని సత్యమునే పలకాలి కాబట్టి మీరు బ్రాహ్మణులో కాదో మీరే నిర్ణయించుకోండి అని అనేసరికి ఆ పండితుడు సాష్టాంగ నమస్కారము చేసి ఆశీర్వదించమని వేడుకున్నాడు. ప్రక్కనే ఉండి ఇదంతా గమనిస్తున్న శేషగిరి రావుగారు మాత్రం తన పెదిమలను కొరుక్కుంటూ 'నీ తిక్క కుదిరిందా?' అన్నట్లుగా క్రోధాన్ని వ్యక్తికరించాడు. అది గమనించిన నేను చిరునవ్వు నవ్వుకున్నాను. ఆ పండితుణ్ణైతే ఆశీర్వదించాననుకోండి" అన్నారు.

## సమర్థ సద్గురు (తెలుగు) మ్యాగజైన్

మేము చేసిన అభ్యర్థనను మన్నించి చాలామంది పాఠకులు తమ సభ్యత్వాన్ని జీవిత చందాగా మార్చుకొన్నందుకు కృతజ్ఞతాభివందనములు.

ఉదారస్వభావులైన పాఠకులు రూ.11116/- కట్టి మహారాజ పోషకులుగా, రూ.5116/-కట్టి రాజపోషకులుగా మారారు. వారికి పేరు పేరునా మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఇంకా చాలామంది లైఫ్ మెంబర్లు రూ.1116/- కట్టి రెన్యూ చేసికోలేదు. 2800 మంది లైఫ్ మెంబర్లలో షుమారు 200 మంది మాత్రమే ముందుకు వచ్చారు. అలాగే యాన్యుల్ మెంబర్లలో కొంతమంది మాత్రమే ముందుకు వచ్చారు.

ఈ మ్యాగజైన్ మనందరిదీ కాబట్టి అందరూ ముందుకు వచ్చి మహారాజపోషకులుగా/ రాజపోషకులుగా/జీవిత చందాదారులుగా/ చేరి సమర్థ సద్గురు మాస పత్రిక ఇంకా ఎన్నో నూతన ఆధ్యాత్మిక విషయాలతో మీకు అందించేందుకు చేయూత నివ్వండి. మీరు రెన్యూ చేసే చందా **Y.S.C.K.P.M.C.TRUST - SAMARDHA SADGURU MAGAZINE A/C** పేరుమీద **MO/DD/Cheque** గాని తీసి పంపించ ప్రార్థన

సమర్థ సద్గురు యాజమాన్యం

**గమనిక: శ్రీ సద్గురు పుణ్యారాధన మహోత్సవాలలో ఆఫీసు కౌంటరులో డబ్బు కట్టించుకోబడును.**

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## దీక్షా ధైర్యములే జయభేరి

'కాలగమనం ఎవ్వరి కోసమూ ఆగదు. మొదలైన తరువాత అది వెళ్తూనే ఉంటుంది. కాలంతోపాటు మన జీవితాలు కూడా వెళ్ళి పోతున్నాయి. ఈ ప్రపంచంలో, కాలగమనంలో వున్న బొమ్మలను గుర్తించటానికి పుట్టినరోజు చాలా ముఖ్యం. దానికి ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ అని అనేకానేక గుర్తింపు కార్డ్‌లు వున్నాయి. ఇవి పోతే మళ్ళీ మనం దరఖాస్తు పెట్టుకుంటే తిరిగి ఇస్తారు.



కానీ మన జీవితమనే కార్డు మనని పుట్టించిన వాని చేతిలో వుంటుంది. అంటే మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు అనుకుంటున్నారా? కాదు, కాదు. మనకీ జీవితాన్ని ప్రసాదించినది ఆ పరమాత్మ. ఈ గుర్తింపు అందరికీ వున్నా, అది అంత దృఢంగా, బలంగా లేదు. అది ఎల్లప్పుడూ జ్ఞాపకంలో వుండటం లేదు. నీ ఆయుష్షు అయిపోతోంది. ఎంతవరకూ సత్యాన్ని గుర్తించగలుగుతున్నావు? 'నా జీవితం నాదే' అనుకుంటున్నందుకు ఎంతవరకు సత్యంగా జీవిస్తున్నావు? అసలు మన జీవితాన్ని సరిగా జీవిస్తున్నామా? (అని చెబుతూ శ్రీమాతాజీవారు ఈ క్రింది గీతాన్ని ఆలపించారు.......)

"మాయా లోకమురా జీవా!
మాయ జాలమున మునిగేవు నరుడా,
దారీ తెలియక తడబాటులేలా
నీ జీవిత నిర్మాతవు నీవే
నీ కృషియే ఇల ఫలియించురా
మదిలో కల్లోలము విడరా
మనసున కల దేవుని కనరా ॥ మాయా॥
జీవిత సమర విహారములోన

దీక్షా ధైర్యము జయభేరిరా
జీవుడిలో శివుడున్నాడురా
ఆ శివుడే జగదాధారిరా ॥మాయా॥

మన జీవితానికే కాదు, సమస్త జగత్తుకి ఆధారి ఆ మంగళ స్వరూపుడైన సర్వేశ్వరుడు మాత్రమే అని గుర్తించటమే మన జీవిత లక్ష్యం. అది గుర్తించాలంటే మన ఆచరణ పద్ధతులు మారాలి. మాధవత్వంలోనే మనం వున్నా, మాయ మనని పడగొట్టేద్దామని చూస్తూ వుంటుంది. అందుకనే మన అంత్య శ్వాస వరకూ జాగరూకులమై వుండాలి అని తెలియ జెప్పటానికి, ఒక గురువుగారు తమ అంత్యకాలము అతి సమీపంలో వున్న తరుణంలో 'ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు' అని అంటున్నారట. అది విన్న వారి శిష్యులు 'స్వామీ! మరణమంటే తమకు కూడా భయమేనా?' అని అడిగేసరికి, ఆ గురువుగారు, "నాయనలారా! నేను మరణం గురించి భయపడటం లేదు. కానీ మాయ ఏ క్షణమైనా నా మీద పడాలని చూస్తున్నది. ఆఖరి శ్వాస విడిచేంతవరకు దాని గురించి జాగరూకులమై వుండాలి కనుక, 'ఇప్పుడు కాదు' అని దానిని ఆపుతున్నాను" అని అన్నారుట!

పూజలని, పారాయణలని, ధ్యానమని, సంకీర్తన అని ఎన్నెన్నో సేవలు అందరం కలిసి చేస్తున్నాం. ఇంతటి ఆధ్యాత్మిక శక్తి తరంగాలు అంతటా నిండి వున్న ఈ ప్రదేశంలో మనం ధ్యానానికి కూర్చుంటే, మనసు నిలవక ఏం చేస్తుంది? మనస్సును ఎందులో ఊరవేస్తే దానికి ఆ రూపమే అబ్బుతుంది. ఊరికే నామాలు స్పీడ్‌గా చదువుకు పోవటం కాదు. ఏ ఒక్క నామంపై మనస్సు నిలిచినా చాలు. 'జన్మ మృత్యు జరాతప్త జన విశ్రాన్తిదాయిన్యై నమః' - ఆహా! జనన, మరణ వార్ధక్యములచే తపింప బడుతున్న జనులకు విశ్రాంతిని ప్రసాదించే ఆ జగన్మాతకు నమస్కారము! అని ఈ భావనలో నిలబడిపోతే, యిక యింతకు మించిన భావ సమాధి ఏముంటుంది? ఇది కష్టం మాత్రం కాదు. అనేకానేక భావాలు నీలో కలుగుతున్నాయి. ఆ భావనలో నువ్వు మునిగిపోవటం లేదా? అదే నిన్ను పడేస్తోంది. అది నీకు బంధనను తెచ్చిపెడుతోంది. కేవల మోక్షాపేక్ష సంకల్పో బంధః - అన్నప్పుడు ఇక వీటి మాట వేరే చెప్పాలా?

నామంలో నిన్ను నువ్వు మరచిపోవాలి. తత్త్వవిచారణ

జరుగుతున్నప్పుడు నిన్ను నువ్వు మరచిపోవాలి. జన్మకు కారణమైన మనో ప్రవృత్తిని వెనుకకు పొమ్మని చెప్పాలి. ఇలా విచారణ చేయాలి, 'నేను మిగతా వారిని ఏ విధంగా చూస్తున్నాను? నేను పవిత్ర అంతఃకరణ కలిగి వున్నానా? అమ్మ అనురాగానికి సాటివేరేదీ లేదు. జగత్తునంతా ఆ జగన్మాతే నడిపిస్తోంది అని గుర్తిస్తున్నానా లేదా? జ్ఞాన నేత్రంతో వెదకి చూస్తే జగత్తుకంతటికీ ఆధారమైన ఆ అనంతశక్తే నీలోనూ 'నేను'గా వుండి నిన్ను నడిపిస్తోందని గుర్తిస్తావు.'

'నువ్వు చూసే ప్రతిదానిలోనూ సత్యాన్ని గుర్తించు. అప్పుడు నువ్వు విశ్వాన్ని చూడవు, విశ్వనాధునే చూస్తావు. నానాత్వంతో కూడిన జగత్తు విషయాలే కావాలో, ఏక వస్తువైన పరమాత్మే కావాలో నీవే నిర్ణయించుకోవాలి. నీ జీవిత నిర్మాతవు నీవే. ఇంగువ కట్టిన గుడ్డకి ఆ వాసన పోవాలంటే, ఎంత కష్టపడాలి? నీ మదిలో కల్లోలాన్ని విడనాడు. చేయగలనా, లేదా అనే కల్లోలం వద్దు.

ఈ జీవన సంగ్రామంలో దీక్షా, ధైర్యము కలిగి వుండాలి. ఆ పరమాత్మపైన (గురుదేవుడిపైన) విశ్వాసం కలిగి వుండి సాధించు. స్వామి చెప్పిన మాట ఆచరించటంలో ఆనందం వుంది. ఒక్కసారి ఆచరించి చూడండి.

మన వంశ ఋషులైన గురుసోదరులు శ్రీ లలితానంద సరస్వతీస్వామిని, శ్రీ సుగుణప్రసాద మాతాజీ, శ్రీ విశ్వనాధం మావయ్య, శ్రీ తారక పరబ్రహ్మ ప్రసాద్, శ్రీ విజయేశ్వరానంద ప్రసాద్ , శ్రీ వేంకట రమణ ప్రసాద్ వీరంతా మనకు ప్రాతఃస్మరణీయులు. - వీరందరూ ఆచరించారు, ఆనందించారు, బ్రహ్మపదాన్ని పొందారు.

వారిని మనం ఆదర్శంగా తీసుకుని, దీక్షా ధైర్యాలతో సాధన చేద్దాం. గురుదేవుల అనుగ్రహానికి పాత్రులమవుదాం.

అట్టి సాధన చేయడానికి అఖండ ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాన్ని, అఖండ భక్తి, జ్ఞాన వైరాగ్యాలను, అఖండ సాధనా సంపత్తిని ప్రసాదించి గురుపాదుకలు సర్వదా మనందరినీ కాపాడు గాక! సుఖీభవ! సుఖీభవ!!

# నొప్పింపక - తానొవ్వక

- పాలూరి కాళీప్రసాద్

మనం చాలా మందిని చూస్తూంటాం - ఇతరులను ఎట్టి పరిస్థితులలోనూ కష్ట పెట్టకూడదని, తాము మాత్రం వారి వలన చాలా కష్టపడుతూ ఉంటారు. ఈ లోకంలో అలా బ్రతకటం చాలా కష్టం. మానవుడు సంఘ జీవి. మనందరం పరస్పర ఆధారితులం. అందుకే ఇతరులను కష్టపెట్టకపోవటం ఎంత ముఖ్యమో, మనం కష్ట పడకుండా ఉండటం కూడా అంతే ముఖ్యం. అందుకే సుమతీ శతకంలో ...... 'పరులను నొప్పింపక, తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అని చెప్పబడింది. అలాగే భగవద్గీతలో కూడా భక్తునికి వుండవలసిన లక్షణాలలో **'యస్మాన్నోద్విజతే లోకాః లోకాన్నో ద్విజతేచయః'** లోకాన్ని కష్టపెట్టకుండా, లోకంవల్ల తాను కష్ట పడకుండా ఉండటం ఒక లక్షణంగా చెప్పబడింది.

వెనకటికి ఒక ఊరిలో ఒక సాధువు ఆధ్యాత్మిక ఉపన్యాసం చేస్తూ అహింస గురించి ముఖ్యంగా ప్రస్తావించి, అందరిలో పరమాత్ముడు వుంటాడు కనుక ఎవరినీ హింసించకుండా ఉండటం ఎంత ముఖ్యమో చెప్పారట. ఆయన అక్కడి నుండి వెళ్ళిపోతూ ఉంటే ఒక పెద్ద బలిష్ఠమైన సర్పం ఆయనకు ఎదురుపడి, 'స్వామీ! మీరు ఎవరినీ హింసించకూడదని చెప్పారు కదా! నిజంగా అదే సరియైన పనా?' అని అడిగింది. అప్పుడు ఆ స్వామి 'అవును. ఇకనుంచి నువ్వు కూడా ఎవరినీ కరవకుండా వుండగలవా?' అని ప్రశ్నిస్తే, ఆ సర్పం అందుకు అంగీకారం తెలిపింది. ఆ సర్పాన్ని ఆశీర్వదించి ఆ స్వామి అక్కడ నుండి వెళ్ళిపోయారు.

అప్పటి నుండి ఆ సర్పం ఎవరినీ కరవటం మానివేసింది. ఇది గమనించిన ఊరివారు దానికి భయపడటం మానివేసి, దాన్ని రాళ్ళతో కొట్టడం, రకరకాలుగా హింసించటం మొదలుపెట్టారు. అయినా అది స్వామికి యిచ్చిన మాటకు కట్టుబడి, ఎవరికీ ఎదురు తిరగకుండా అలాగే బాధను భరిస్తోంది. కొన్నాళ్ళకు ఆ స్వామి మళ్ళీ అదే ఊరిగుండా వెళ్ళడం తటస్థించింది. అప్పటికి చిక్కి శల్యమై ఒళ్ళంతా గాయాలతో వున్న ఆ సర్పాన్ని చూసి, స్వామి మనస్సు ద్రవించింది. దానిని దగ్గరకు

పిలిచి, 'ఎందుకు నీకీ దురవస్థ?' అని కరుణ నిండిన హృదయంతో ప్రశ్నించారు. అందుకు ఆ సర్పం 'స్వామీ! మీకిచ్చిన మాట ప్రకారం నేను ఎవరినీ కరవటం లేదు. అందుకే నాకీ దురవస్థ' అని సమాధానం ఇచ్చింది.

అప్పుడా స్వామి 'నేను నిన్ను కరవద్దన్నాను కానీ, బుస కొట్టవద్దని చెప్పలేదు కదా! ఎదుటివారిని హింసించక పోవటం ఎంత ముఖ్యమో, మనలను మనం కాపాడుకోవటం కూడా అంతే ముఖ్యం. ఎందుకంటే వాళ్లలో ఉన్న పరమాత్ముడే నీలో కూడా ఉన్నాడు కదా!' అని సమాధానం ఇచ్చారు. అప్పటి నుండి ఆ సర్పం ఎవరైనా తన మీదకి రాగానే బుసకొట్టి వారినుండి తనను తాను రక్షించుకోవడం మొదలు పెట్టింది.

## *సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి*

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా నవంబరు 2017, డిసెంబరు 2017 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి

నవంబరు 2017: AS 4887, 6639, 7393, 7395, 7396, 7397, 7398, 7400
LM 4098, 4100, 4101, 4102, 4103

డిసెంబరు 2017: AS 2990, 2991, 2994, 5388, 5397, 6373, 6602, 6614, 7197,
AS 7222, 7401-7415, 7417

– మేనేజర్

# శుభాభినందనలతో..... ........



INDIGENEOUS anadig MAKE
CAKT-02, CAKT-05, CAKT-06 & TAK-011-03
ENGINE ROOM INSTRUMENTATION FOR EKM SUBMARINE
INDIGINOUS INTRUMENTS FITTED ON
• INS SINDHUKESRI
• INS SINDHUGHOSH
• INS SINDHUSHSTRA
• INS SINDHURAJ
• INS SINDHUKIRTI
• INS SINDHUVIR
• INS SINDHUVIJAY
anadig systems
B-214, Shreyas Industrial Estate, Near Jaicoach, Goregaon (E), Mumbai: 400 063.

# కార్తీక మాస విశిష్టత

- రమణ ప్రసాద్

కార్తీక మాసం 12మాసాలలో శ్రేష్ఠమైన మాసము. ఈ పవిత్ర దినాలలో హిందువులు ఎన్నో పూజలు వ్రతాలు చేస్తారు. చల్లటి వాతావరణంలో ఈ పూజలు ఎంతో ఉత్సాహంతో చేస్తారు. ఈ మాసం విష్ణువుకి, శివునికి ఎంతో ప్రియమైనది. కార్తీకమాసంలో భగవంతుడిని కొలిస్తే మోక్షం లభిస్తుంది అని భక్తుల విశ్వాసం. కార్తీక వ్రతం ఎలా చేయాలో కార్తీక పురాణంలో విశదంగా తెలుపబడింది. సూతుడు ఇలా అంటున్నాడు- "సర్వ పాపాలను హరింపచేసే ఈ మాసం ఎంతో దివ్య ప్రభావం కలది. అందువలన సకల సౌభాగ్యాలను ఒసగి మోక్షాన్ని ప్రసాదించే విష్ణువుకి ఎంతో ప్రీతికరమైనది.

ఈ మాసంలో చేసే పూజాదికాలు - నామ జపము - ఈ నెలలో కొద్దిగా పూజలు చేసినా హరి సంతుష్టుడై విష్ణు పదాన్ని ఇస్తాడు. దీప ప్రజ్వలనము - దేవుని ముందు చేసే దీపాలంకరణ వల్ల ఎన్నో శుభాలు జరుగుతాయి.

పద్మ పురాణంలో ఒక ఎలుకను గురించిన ఒక ప్రఖ్యాత కథ ఉంది : ఒక విష్ణువాలయంలో ఒక ఎలుక ఆరిపోయిన దీపారాధనలోని నెయ్యిని తినేది. ఒకనాడు దానికి బాగా ఆకలి వేసి, ఆరని దీపంలోని నెయ్యిని తినసాగింది. ఆ తినటంలో దీపంలోని వత్తి నాలుకలో ఇరుక్కుంది. దానితో నాలిక కాలుతుంటే అది దేవుని ముందు గంతులు వేస్తూ మరణించింది. అలా వెలగే వత్తితో ఎలుక చేసిన గంతులను తనకు హారతిగా స్వీకరించిన మహావిష్ణువు దానికి మోక్షాన్ని ప్రసాదించాడు.

ఎవరైనా కొద్ది సేపైనా హరి ఆలయంలో దీపారాధన చేస్తే కల్ప కల్పాంతరాలు చేసిన పాపాలు హరించుకుపోతాయి. ఈనెలలో చేసే అన్ని దానాలకంటే దీపదానం గొప్పది.

పుష్కర పురాణంలో ఈ విధంగా చెప్పబడ్డది - ఈ నెలలో నువ్వుల నూనెతో సంధ్యా సమయంలో హరి ఆలయం లో దీపారాధన చేసిన వారికి సకల సౌభాగ్యాలు, భగవదాశీస్సులు లభిస్తాయి.

ప్రయాగలో చేసిన స్నానం, కాశీలో మరణం, సకల శాస్త్రాల జ్ఞానం - కార్తీకమాసంలో తులసీమాతకు పూజచేస్తే లభిస్తుంది. తులసి మొక్కముందు దీపం పెట్టి, ఆ మొక్కలోని మట్టిని తిలకంగా ధరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

సదాశివుడు కార్తికేయునితో ఇలా అంటున్నాడు-" కుమారా! కార్తీకమాసంలో ఎవరైతే బ్రహ్మ ముహూర్తంలోస్నానం చేస్తారో వారికి సకల తీర్థాలలో స్నానం చేసిన ఫలితం లభిస్తుంది. నేలమీద పడుకుంటే, బ్రాహ్మణునికి సూర్య, చంద్ర గ్రహణాల సమయాలలో చేసిన భూదాన ఫలం లభిస్తుంది.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

నవంబర్ 2017

03 శుక్రవారం - గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

06 సోమవారం - శ్రీసద్గురుదేవుల ఆరాధన ప్రారంభం. సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

13 సోమవారం - శ్రీ గురుదశమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

24 శుక్రవారం - సుబ్రహ్మణ్య షష్ఠి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

29 బుధ - గీతాజయంతి. సా॥5గం.లకు శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

డిశంబర్2017

03 ఆదివారం - పూర్ణిమ ; శ్రీ దత్తాత్రేయ జయంతి-11 గం॥లకు శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

12 మంగళవారం - శ్రీగురుదశమి, సాయంత్రం 5గం॥30నిలకు శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

25 సోమవారం - క్రిస్మస్ - ఉదయం 11గం.లకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

# త్రిపురా రహస్యం

(గత సంచిక తరువాయి)

- రమణ ప్రసాద్

## జ్ఞాన ఖండం

ఆత్మ జ్ఞానరూపం కలది. అంటే జ్ఞానం వేరు ఆనందం వేరు కాదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే - "కామ ఏవ మహాదుఃఖం నిష్కామస్య కుతస్థ తత్"- కోరికలు లేనివానికి దుఃఖం ఎక్కడిది? "ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థమనోగతాన్। ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థిత ప్రజ్ఞస్తదోచ్యతే॥ మనసులోని కోరికలను వదిలేసినవాడు ఆత్మానందం పొందుతాడు. అందువలన కళ్ళు తెరిచినా కామ వాసనలు లేకపోతే ఆనందమే కలుగుతుంది.



లోపల, వెలుపల ఉన్న సుఖాన్ని, ఘటాదులలోని ప్రపంచాన్ని ఆత్మగా చూడాలి. "సర్వత్ర అఖిలం ఆత్మానం పశ్యామి" అనే జ్ఞానం కలిగాక," పశ్యామి" చూస్తున్నాను అనే భావాన్ని కూడా వదిలెయ్యి. అపుడు "ఉన్నాను"(అస్మి) అనేదే మిగులుతుంది. అదే నీ ఆత్మ స్వరూపం. నీలో నీవే ఆ రూపంలో ఉండు. "అహమస్మి"- నేనున్నాను అని చితిరూపమాత్రుడవై, చైతన్యవంతుడిగా ఉండు.

ప్రియురాలు చెప్పింది విన్న తరువాత హేమచూడుని అంతఃకరణం పరిశుద్ధమైంది. ఆత్మ భాసిస్తుంది అనే భావం పోయింది. ఆత్మ ఏక రూపమని, అది పూర్ణమైనదని తెలుసుకున్నాడు. "పరాసంవిత్తు" తానే అయినాడు.

### 11వ అధ్యాయము

హేమచూడుని కథ విన్న భార్గవుడికి ఒక సందేహం కలిగింది. "గురుదేవా! శుద్ధ అద్వయరూపమైన జ్ఞానమే ఆత్మ స్వరూపమని మీరు బోధించారు. చూచునది, చూడబడునది రెండు వేరు కదా! దృశ్యం కూడా చితి అనటం అనుభవ విరుద్ధంగా ఉంది. ఈ విషయం గురించి

పూర్తిగా తెలియజేయండి.”

“పరశురామా! ఈ ప్రపంచ తత్త్వాన్ని గురించి చెబుతాను. విను-. “ఈ ప్రపంచం అంతా దృక్కు మాత్రమే. ఈ జగత్తుకు ఉత్పత్తి ఉన్నట్లు చూస్తున్నాము. ఇది ఒక కారణం నుండి పుట్టిన కార్యమే. ఉత్పత్తి అంటే నూతనంగా కనిపించటమే. అఖండం, ఏక రసమైన వస్తువే ఈ ప్రపంచం. ఇది ప్రతి క్షణం నూతనంగా కనపడటం చేత పుడ్తోంది. అనుకుంటున్నాం. సర్వ వ్యవహారము జ్ఞాన కారణమే అని గ్రహించాలి. కర్త లేనిదే కార్యం ఉండదు. కాబట్టి లోకాలను సృష్టించిన కర్త ఉండాలి. ఆ కర్త చేతనుడై ఉండాలి. సృష్టికి ముందు ఆత్మ ఒక్కటే ఉంది. వేరొకటి లేదు.

ఆ జగత్కర్త తత్త్వం గురించి వేదాలు ఇలా చెబుతున్నాయి- “సృష్టికి పూర్వం మహాదేవుడు ఉన్నాడు. అతనినుండే ఈ జగత్తు పుట్టింది. అది ఈశ్వరునిలోనే ఉండి ఈశ్వరునిలో లయిస్తోంది” అని. శివుని నుండి పుట్టిన జగత్తు శివ స్వరూపమే. శివుడు చిన్మాత్ర స్వరూపుడు. చితికి విగ్రహం లేదు. ఘటాదుల వలె కనపడేవి అన్నీ ఆ త్రిపురాదేవి శక్తులే. (ఈశ్వర శక్తులే). ఆ చితి సర్వమూ వ్యాపించి ఉంది.

ప్రశ్న: అసలు సత్యం అంటే ఏమిటి? అసత్యం అంటే ఏమిటి?

సమాధానం : తన స్వభావాన్ని వదిలి పెట్టనిది సత్యం. వదిలి పెట్టేది అసత్యం. ఈ జగత్తంతా చితి యొక్క ప్రకాశమే.

-సశేషం



# సత్సంగ మహాత్మ్యం

- గాలి జగదీశ్

భక్తుడైన ఒక ఆదివాసి పేదవాడు కావటం వలన, బరువులు మోస్తూ జీవనం గడుపుతూ వుండేవాడు. అతనికి సత్సంగంలో పాల్గొనటం, భగవంతుని విషయాలు వినడమంటే మహా ఇష్టం. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం భగవన్నామ స్మరణ చేస్తూ, తన హృదయాన్ని పవిత్రంగా వుంచుకునేవాడు. బాహ్యంగా పేదవాడుగా కనబడుతున్నా, ఆంతరంగికంగా రామ నామ ఖజానా ఉంది. తనతో సత్సంగం చేసేవారి బరువులు మాత్రమే మోసేవాడు. అతడు సత్సంగం ద్వారా తన శ్రమను మరచిపోయేవాడు. అతనికి ఒక నియమం వుండేది. సత్సంగంలో తానైనా మాట్లాడాలి, లేదా ఎవరి బరువులు మోస్తాడో వారైనా సత్సంగ విషయాలు తెలపాలి.

జనం బజారులో ఇంటి సామాన్లు కొనడానికి వచ్చేవారు. ఆ సమయంలో యంత్రాలు, వాహనాలు వుండేవి కావు. శ్రామికులు తలపై మోతబరువు మోసేవాళ్ళు. ఈ ఆదివాసి తలపై సామాన్లు మోస్తూ, హృదయంలో మాత్రం, రామరామ అంటూ జపం చేస్తూ భగవంతుని ధ్యాసలో వుండేవాడు.

ఒక వ్యాపారి సామాన్లు కొనుక్కుని, ఆదివాసిని పిలిచి, సామాన్లు మోసుకుని తన వెంట ఇంటికి రమ్మనమని అడిగాడు. దానికి ఆదివాసి తన షరతు చెప్పాడు. 'దారిలో మీరు భగవంతుని గురించి చెప్పడం కానీ, లేదా నా నుండి వినటంగాన చేయాలి. అలా చేస్తేనే మోస్తాను' అన్నాడు. ఆ వ్యాపారి తొందరలో వున్నందువల్ల 'నాకు కథలు గిధలు రావు. నువ్వు చెబితే నేను వింటాను' అన్నాడు. సామాన్లు మోస్తూ దారిలో ఆదివాసి భాగవత కథ వినిపిస్తూ అతని ఇంటివరకూ వచ్చాడు. సామాన్లు దించి, ఆ వ్యాపారిని 'కథ ఎలా వున్నది?' అని అడిగాడు.

దానికి ఆ వ్యాపారి 'అరరే ! నీవేదో అమాయకుడిలా వున్నావే! నేను నీచేత పని చేయించుకోవాలనుకున్నాను గాని, నీ కథ ఏమీ వినలేదు. ఊరికే ఊఁ కొడుతూ వచ్చానంతే' అన్నాడు.

అది విని ఆదివాసి 'ఓరి భగవంతుడా! వ్యాపారి వద్ద డబ్బు వుంది, తప్ప భక్తి లేదు. సత్సంగం అంటే ఇష్టం లేనివాడు. వీడు పాపం చేసినవాడే' అనుకున్నాడు. అప్పుడు ఆదివాసి కొంచెం సేపు ధ్యానం చేసుకుని, ఆ ధ్యానంలో వ్యాపారికి ఏం జరుగ బోతున్నదో పసిగట్టాడు. ఆదివాసి ఆ వ్యాపారితో 'అయ్యా! రేపే మీ ఆఖరి రోజు. రేపు సాయంత్రం మీ గుండె కొంచెం నొప్పి పుట్టి, మీలో

ప్రపంచం నుండి శాశ్వతంగా సెలవు తీసుకుంటారు' అన్నాడు. దానికి ఆ వ్యాపారి ఖంగారు పడి వీడేమైనా కోపగించుకున్నాడామో తన మీద అనుకుని, 'కూర్చో బాబు! కాస్త కాఫీ టీ ఏమైనా కావాలా?' అని అడిగాడు. దానికి ఆదివాసి 'వీటివేటికి నీ మృత్యువు తొలగదు' అన్నాడు.

ఆ వ్యాపారి ఏదైనా ఉపాయం చెప్పమని కోరాడు. దానికి ఆదివాసి, ఆ వ్యాపారి చనిపోయాక చేయవలసిన కొన్ని పనులు చెబుతాడు. ఆ మరుసటి రోజు ఆ వ్యాపారికి గుండెనొప్పి రావటం, చనిపోవటం కూడా జరిగింది. వ్యాపారి మరణించిన తరువాత యముడి దగ్గరకు వస్తాడు. చిత్రగుప్తుడు అతని చిట్టా తీస్తాడు. అతని జీవితమంతా పాపాలతో నిండిపోయింది. సారా త్రాగటం, మాంసం తినడం, యితరుల మనస్సును నొప్పించటం. హింసించటం మొదలైన పాపాలెన్నో చేశాడు. కానీ ఒక గంటసేపు సత్సంగం చేసి, పుణ్యం సంపాదించాడు.

దానికి యమధర్మరాజు ఆ వ్యాపారితో 'మొదట నీవు పుణ్యఫలాన్ని అనుభవిస్తావా? లేక పాప ఫలితాన్ని అనుభవిస్తావా? నీ పాపాల జాబితా చూస్తే దాన్ని బట్టి నీవు నరకానికి పోవాలి. పిల్లి, కుక్క, గాడిద, ఎద్దు ల్లాంటి జన్మలెత్తాలి. ఏది ముందు కావాలి?' అని అడిగాడు.

అప్పుడు ఆ వ్యాపారి ఆదివాసి చెప్పిన మాటలు జ్ఞాపకం తెచ్చుకుని, 'నేను పాప ఫలితాన్ని అనుభవిస్తాను. కానీ నేను ఆ పుణ్యఫలాన్ని చూడాలను కొంటున్నాను' అన్నాడు. దానితో యముడికి సమస్యవచ్చి ఇంద్రుని దగ్గరకు వెళ్ళి చర్చించి, అందరూ కలిసి నారాయణమూర్తి దగ్గరకు వెళ్ళారు. ఆయనతో చెప్పారు 'ఈ వ్యాపారి పుణ్యఫలాన్ని చూడాలనుకుంటున్నాడు, ఇది ఎలా సాధ్యం? ఇటువంటి ఏర్పాటు ఎక్కడా లేదు కదా. ఎప్పుడు ఇటువంటి కేసు తటస్థపడలేదు' అని చెప్పారు.

అప్పుడు శ్రీమన్నారాయణుడు కాసేపు ఆలోచించి, 'ఇదంతా నా బీద భక్తుడైన ఆదివాసే వీడికి ఈ ఉపాయం చెప్పి వుంటాడు' అనుకున్నాడు. నారాయణ మూర్తి ఆ వ్యాపారితో 'నువ్వు రెండు గడియలసేపు ఆదివాసితో సత్సంగం చేశావు. అది కూడా సగం విని సగం వదిలివేశావు. ఆ సత్సంగ ఫలితంతో నా దర్శనాన్ని పొందగలిగావు. ఇదే సత్సంగం వల్ల కలిగిన పుణ్యఫలం. దాని ప్రభావం వలనే నన్ను ప్రత్యక్షంగా చూడగలిగావు. దీనితో నీ పాపాలన్నీ నశించాయి. నీకు స్వర్గలోక ప్రాప్తి కలిగింది' అని దీవించాడు.

# దాన ప్రభావం

సేకరణ - మురళీ

ఒకరాజు కొంతమంది ప్రజలతో కలసి తీర్థయాత్రలు చేయడానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో ఒక వ్యక్తి బట్టలు లేకుండా పడివున్నాడు. చలి కారణంగా అతడు కొంకర్లు తిరిగిపోతున్నాడు. రాజు పరివారంలో వున్న ఒక రైతు తన దగ్గర వున్న రెండు ధోవతులలో ఒక ధోవతిని ఆ వ్యక్తికి ఇచ్చాడు. దానితో చలితో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రాణం దక్కింది. రైతు దగ్గర ఇహ కట్టుకోవడానికి ఒక ధోవతి మాత్రమే మిగిలింది.

వారందరూ అలా కొంత దూరం ముందుకు సాగుతుండగా, అక్కడ ఎండ బాగా తీవ్రంగా వుంది. కానీ వారి మీద ఎండ పడకుండా మేఘాలు నీడను వారిపై ప్రసరిస్తూ వస్తున్నాయి. రాజు ఇది గమనించి తమ పుణ్య ప్రభావం వల్లనే మేఘాలు ఇలా నీడను ప్రసరిస్తున్నాయని భావించాడు. అంతలో దారిలో ఒక మహాత్ముడు ఎదురై, 'ఎవరి ప్రభావం వల్ల ఇలా మేఘాలు నీడను ప్రసరిస్తున్నాయో తెలుసా?' అని అడిగాడు. రాజు సరియైన సమాధానం చెప్పలేక పోయాడు. దానికి ఆ మహాత్ముడు తిరిగి మాట్లాడుతూ 'మీరందరూ ఒక్కొక్కరుగా ముందుకు సాగుతుంటే, మేఘం నీడ ఎవరి వెంట వస్తుందో తెలుస్తుంది' అని చెప్పాడు. అందుకు అందరూ సమ్మతించి, ముందుగా రాజు, అతని వెంట ఒక్కొక్కరుగా కదలి ముందుకు సాగారు. అయినే మేఘం కదలలేదు.

అప్పుడు రాజు 'వెనుక ఎవరున్నారో చూడండి' అన్నాడు. సైనికులు వెనుక నిద్రపోతున్న రైతును లేపి తీసుకువచ్చారు. అతనితో పాటు నీడ పడుతూ మేఘాలు కూడా ముందుకు కదలసాగాయి. రాజు ఆశ్చర్యంగా ఆ రైతును 'నీవు అంత పుణ్యం ఏం చేశావు?' అని అడిగాడు.

దానికి సమాధానంగా ఆ రైతు మాట్లాడుతూ, 'నేను ఏ పుణ్యం చేయలేదు మహారాజా! మనం తీర్థయాత్రకు వస్తున్న దారిలో, చలికి కొంకర్లు తిరుగుతున్న ఒక వ్యక్తికి నా కున్న రెండు ధోవతులలో ఒకటి తీసి ఇచ్చాను. అంతే. అంతకు మించి నేనేమీ చేయలేదు' అని చెప్పాడు.

అప్పుడు ఆ మహాత్ముడు ఆ రాజుతో 'రాజా! నీవు ఎంతో దానం చేస్తావు. కానీ అదంతా నీకున్న ఆ అపార ధనంలో కొద్ది భాగం మాత్రమే. కానీ ఈ రైతు తనకు వున్నదానిలో సగభాగం దానం చేశాడు. కాబట్టి నీ దానము, రైతు చేసిన దానంతో సమానం కాజాలదు. అతను చేసిన దానఫలితం వల్లనే మేఘం అతని వెనుక వస్తోంది' అని చెప్పాడు.

# శివుని కథలు

- రమణ ప్రసాద్

## సోమవార వ్రత మహిమ

ఒకనాడు భూతనాధుడు, శివుడు సకల జీవకోటికి నాధుడు తన అర్ధాంగి అయిన పార్వతితో భూలోక విహారానికి వెళ్ళాడు. అనేక ప్రదేశాలను చూస్తూ,ఎన్నో వింతలు విశేషాలను చూస్తూ అమరావతి పట్టణానికి వచ్చారు. వారు అక్కడున్న శివాలయంలో కొలువు చేస్తున్నారు.

ఒకరోజు పార్వతీదేవి శివునితో గవ్వలాట ఆడుతుండగా అక్కడికి ఆ ఆలయ పూజారి వచ్చాడు. పార్వతి ఆట ఆపి, "మాలో ఎవరు గెలుస్తారు?" అని అడిగింది. 'శివుడే గెలుస్తాడు' అని ఏ మాత్రం సంకోచించకుండా చెప్పాడు. కొంతసేపటికి ఆటలో పార్వతి ఓడిపోవటంతో ఆమెకు కోపం వచ్చింది.



ఇదంతా ఆ పూజారి యిచ్చిన తీర్పు వల్లే తాను ఓడిపోయానని భావించింది. శివుడు ఆమెను అనునయించటానికి చేసిన ప్రయత్నం వ్యర్థమైంది. ఆమె ఆ బ్రాహ్మణుడికి కుష్ఠు రోగం రావాలని శాపం ఇచ్చింది. ఆ బ్రాహ్మడికి కుష్ఠురోగం వచ్చింది. చాలారోజులు ఆ రోగంతో భరించలేని బాధను అనుభవించాడు. "నేను ఏ కర్మ చేశానో దేవి నా మీద ఆగ్రహించి నాకు శాపం ఇచ్చింది. నన్ను మళ్ళీ ఆమె కనికరిస్తుందా?" అని ఆవేదన చెందాడు.

ఒక రోజు ఆ పూజారి శివాలయానికి వెళ్ళేసరికి అక్కడ ఒక అందమైన అప్సరస అతనికి తారసిల్లింది. అతని దుస్థితికి జాలిపడి, ఆమె ఇలా అంది," నవ్వు నీ స్థోమతకు తగినట్లు భక్తి శ్రద్ధలతో 16 సోమవారాలు శివునికి పూజ చేస్తాన"ని మొక్కుకో. అలా నువ్వు భక్తిగా పూజిస్తే నువ్వు రోగముక్తుడ వవుతావు" అని చెప్పి పూజ చేసే విధానం ఇలా వివరించింది -

" తెల్లవారుజామునే లేచి స్నానంచేసి, శుభ్రమైన తెల్లని పొడి వస్త్రాలు ధరించి, 500 గ్రాముల గోధుమపిండితో బెల్లం కలిపి నేతిలో

వేయించి అప్పాలు చెయ్యి. నేతి దీపం వెలిగించు. దేవుడిని గంధాదులతో అలంకరించి షోడషోపచారాలు చేసి అప్పాలు నైవేద్యం పెట్టు. నొసట త్రిపుండ్రం(విభూది) ధరించు . సాష్టాంగ నమస్కారం చేసి. నివేదన చేసిన ప్రసాదం స్వీకరించు. ఆ స్వామి నామాలు జపించు. ఆయన గుణగణాలు కీరిస్తూ సంకీర్తన చెయ్యి. ఈ విధంగా 16 సోమవారాలు చేసి 17వ సోమవారం నాడు 8 కేజీల గోధుమపిండితో అప్పాలు చేసి శివుడికి నివేదన చెయ్యి. ఈ విధంగా నువ్వు భక్తి పూర్వకంగా చేస్తే నీ రోగం పోతుంది. నువ్వు ఆరోగ్యవంతుడవవుతావు" అని చెప్పి అతడిని దీవించి స్వర్గానికి వెళ్ళిపోయింది. అర్చకుడు ఆ విధంగా శివుని పూజించి సంపూర్ణ ఆరోగ్యాన్ని, తులలేని సిరి సంపదలను పొంది ఆ ఊరి ప్రజల మన్ననలనందుకున్నాడు.

ఒకనాడు ఆ బ్రాహ్మణుడు పార్వతి తనకు శాపం ఇచ్చిన గుడికి వెళ్ళాడు. పార్వతి అతనిని చూసి ఆశ్చర్యపడి 16 సోమవారాల వ్రత విధానాన్ని అతడినుండి తెలుసుకుని తన కుమారుడైన కార్తికేయుడికి ఆ వ్రతాన్ని బోధించింది. కార్తికేయుడు ఆ వ్రతాన్ని తన స్నేహితుడికి చెప్పాడు. తనకు వివాహం కావాలని సంకల్పం చేసి 16 సోమవారాల వ్రతం చేశాడు. ఆ తరువాత అతడు పక్కనున్న రాజ్యానికి చేరుకున్నాడు. ఆ సమయంలో అక్కడి రాజు " ఈ ఏనుగు ఎవరి మెళ్ళో పూలమాల వేస్తుందో, అతడికి నా కుమార్తెని ఇచ్చి వివాహంచేస్తాను" అని చాటింపు వేయించాడు. ఏనుగు అక్కడే జనంలో నుంచున్న ఇతని మెళ్ళో పూలమాల వేసింది. రాజు తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశాడు. ఆ రాజు మరణించటంతో ఇతడే ఆ రాజ్యానికి రాజయ్యాడు.

రాజు అయ్యాక శివ పూజకు తన భార్యను పూజ సామాన్లు సర్దమంటే ఆమె ఆ పనిని తాను స్వయంగా చేయకుండా తన పరిచారికకు అప్పగించింది. తత్ఫలితంగా పూజ చేస్తుండగా అతనికి ఒక వర్తమానం వచ్చింది."నీ భర్యను వదిలెయ్యి. లేకపోతే నీకులం అంతమవుతుంది. మంత్రులు రాణిని వదలివేయమని సలహా ఇచ్చారు. అలా బహిష్కరింపబడిన రాణికి ఎవ్వరూ ఆశ్రయం ఇవ్వలేదు.

చివరికి ఒక పాలవాడు ఆమెను ఒక శివాలయానికి చేర్చాడు. ఆమె తన వృత్తాంతమంతా అర్చకుడికి చెప్పింది. వ్రత దోషం వల్ల ఆమె

ఏది ముట్టుకుంటే అది పనికిరాకుండాపోతోంది. ఆమె ముట్టుకున్న ఆహార పదార్థాలలోనుంచి పురుగులు వచ్చాయి. అప్పుడు అర్చకుడు ఆమెను 16 వ్రతాలు చేస్తానని సంకల్పం చేయమన్నాడు. ఆమెవ్రతంచేసిన 17వ సోమవారానికి ఆమె భర్తకు తన భార్య ఉన్నచోటు వివరాలు తెలుపుతూ ఆమెను కలుసుకోమని దివ్యవాణి వినిపించింది.

రాజు, రాణి అర్చకుడి దీవెనలు పొంది రాజ్యానికి వచ్చారు. ఆ రాజ్య ప్రజలంతా వారికి స్వాగతం పలికారు. రాజు ప్రజలకు ఎన్నెన్నో కానుకలు పంచిపెట్టాడు. సదాశివుని కృప చేత వారికి సత్సంతానం కలిగింది. ఆ రాజు ఆ రాజ్యాన్ని ఎన్నో ఏళ్ళు పరిపాలించి, మంచి రాజుగా పేరొంది. చివరకు శివలోకానికి చేరుకున్నాడు.

ఆ వ్రత కథను ఎవరు కన్నా, విన్నా వారికి సకల సౌభాగ్యాలు లభిస్తాయి. వారి కోరికలన్నీ ఈడేరుతాయి. ఇది శివ శాసనము. ఓం నమః శివాయ ॥


**SUBSCRIPTION NOTIFICATION FOR ENGLISH (QUARTERLY) AND TELUGU(MONTHLY) SAMARDHA SADGURU MAGAZINES**

TELUGU MAGAZINE LIFE MEMBERS ARE REQUESTED TO BECOME 'MAHARAJA POSHKULU' AND 'RAJA POSHAKULU' BY DONATING RS.11116/- AND 5116/- RESPECTIVELY.

WE ALSO APPEAL LIFE AND ANNUAL SUBSCRIBERS TO BECOME LIFE MEMBERS BY REMITTING RS.1116/- THIS WILL BE OF GREAT HELP TO MEET THE INCREASE IN COSTS OF VARIOUS INPUTS.

WE ALSO REQUEST THE DEVOTEES TO SUBSCRIBE FOR SAMARDHA SADGURU QUARTERLY ENGLISH MAGAZINE. SUBSCRIPTION FOR ENGLISH MAGAZINE IS RS 100/- FOR FIVE YEARS.

REMITTANCES SHOULD BE MADE IN THE NAME OF Y.S.C.K.P.M CHARITABLE TRUST-A/C SAMARDHA SADGURU MAGAZINE BY M.O/ DRAFT/MAIL TRANFER

SAMARDHA SADGURU MANAGEMENT

# జ్ఞాన భూమికలు

-పరాశర ప్రసాద్

ఉత్కృష్టమైన మానవ జన్మ ఎత్తిన ప్రతి జీవుడు శాంతిని వాంఛించటం అందరికి తెలిసినదే. అయితే ఆ శాంతి ఎక్కడ దొరుకుతుంది, ఎలా లభిస్తుంది అనేది తెలియక ప్రతి ఒక్కరూ తికమక పడక తప్పదు. ధనవంతులైనా, పేదవారైనా, ఎంతో ఉన్నత పదవిని అధిష్ఠించిన వారైనా అసంతృప్తికి గురికాక తప్పటం లేదు. ప్రతిజీవుడు ఆనందాన్ని ఏదో ఒక క్షణం అనుభవించి తీరుతాడు. ఆ ఆనందం శాశ్వతం చేసుకోవాలని అలా సాధించటానికి తగిన ప్రయత్నం చేయాలనేది తెలియక తికమక పడక తప్పదు. ఆ సమయంలో వారివారి జన్మసంస్కారాన్ని అనుసరించి, వారు ఆశ్రయించిన యిష్టదైవము వారికి సద్గురు సమాశ్రయాన్ని కలుగజేయటమే దైవానుగ్రహము. వారికి శాశ్వత ఆనందాన్ని శాంతిని పొందటానికి చేయవలసిన ప్రక్రియ ఏమిటో సద్గురుమూర్తి అనుగ్రహం ద్వారా కలుగుతుంది. ఆ ప్రక్రియనే సాధన అంటారు.

సాధన అంటే సత్యవస్తువుని గుర్తించటానికి చేసే ప్రయత్నము. ముందుగా దైవానుగ్రహం చేత సద్గురుమూర్తి బోధ శ్రవణం చేయటం తటస్థిస్తుంది. ఆ క్షణమే సాధకుని బుద్ధి ప్రేరణ చెంది మనస్సులో సద్భావన కలుగుతుంది. అదే శుభేచ్ఛ. మనస్సులో పెంపొందిన ఆ భావన స్థిరపడాలి. అదే సాధకుడు జ్ఞానమార్గంలో పయనిస్తున్నట్లు గుర్తు.

గురుపదములను చేరుకునే పరమ శ్రేయోకరమైన సౌధము చేరాలంటే ఏడు మెట్లు అధిరోహించాలి. అవే జ్ఞానభూమికలు ......

1. శుభేచ్ఛ. 2. విచారణ 3. తనుమానస 4. సత్త్వాపత్తి 5. అసంసక్తి 6. పదార్థ భావన 7. తురీయం

సద్గురుమూర్తి పర్యవేక్షణలో జ్ఞానభూమికలను అధిరోహిస్తూ తురీయాన్ని చేరుకునే వరకు మనస్సు తన సాధన సద్గురుమూర్తి ఆదేశానుసారం ఎలా జరుగుతుందో తెలుసుకోవటానికి ఇవి తోడ్పడతాయి. వీటి గురించి భయపడవలసిన పని లేదు. సాధనకి మనస్సు పరికరం కాని జ్ఞానాన్ని గుర్తించటానికి తోడ్పడదు.

1. శుభేచ్ఛ - ముందుగా సాధకుడు గురబోధాశ్రవణం చేయటం ద్వారా ఉత్తేజితమైన బుద్ధిలో ఒక ప్రగాఢ వాంఛ, అనురక్తి, ఇష్టత కలుగుతుంది.
2. విచారణ - ప్రేరణ చెందిన బుద్ధి మనస్సుతో చేరి నిత్యానిత్య వివేకాన్ని గురించి విచారణ చేస్తుంది. తీవ్రమైన విచారణ ద్వారా వివేకం కలుగుతుంది. సత్యవస్తువును దర్శించాలనే తపన తీవ్రమవుతుంది.
3. తనుమానస - వివేకవంతమైన విచారణ ద్వారా ప్రాపంచిక విషయాదులతో ముడిపడి వున్న మనస్సు తన అభినివేశము అనే వృత్తిని కోల్పోయి ప్రాపంచిక విషయాదులయందు అనాసక్తి ప్రబలమవుతుంది.
4. సత్వాపత్తి - నది సముద్రాన్ని చేరటానికి ఎంత తహతహలాడుతూ పయనిస్తుందో అలా మనస్సు అంతర్ముఖమై పయనిస్తుంది. ఆ పయనానికి దోహదం చేసేవి వైరాగ్యమనే సూర్యోదయమే.
5. అసంసక్తి - ఈ స్థితిలో సాధకుడు మెలుకువ కల్గి ఉండాలి. ఎందువలనంటే ఎంత వైరాగ్యం కలిగి నా ఆశ మోహాలనేవి చాలా ప్రమాదమైనవి. ఆశ మోహాలకు దూరమైన సాధకుని మనస్సు స్థిరపడుతుంది.
6. పదార్థ భావన - మనస్సు స్థిరపడినట్లు గుర్తు ఏమిటి అని విచారణ చేస్తే సాధకునిలో పదార్థ భావన నశిస్తుంది. తాము నిర్వహించే ఏ కర్మ అయినా నిమిత్త మాత్రంగా విధిగా  నిర్వహిస్తాడు. నిమిత్త కర్మలు ఎవరైనా నిర్వహించవలసినదేగా.
7. తురీయం - పదార్థ భావన నశించిన మరుక్షణం నది సాగరంలో లీనమైనట్లు ఆత్మ మనస్సులో లయమవుతుంది. ఇంక అక్కడ మనస్సు తన స్థితిని కోల్పోతుంది. మనస్సు ఆత్మలో లయమవ్వటమే గాని ఆత్మని గుర్తించే శక్తి లేదు. అదే తురీయ స్థితి.

సద్గురుమూర్తిని ఆశ్రయించిన సాధకులందరూ జ్ఞాన మార్గంలో పయనించి తురీయాన్ని సాధించటం అసంభవం కాదు.

# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## శిఖిధ్వజుని కథ

శిఖిధ్వజుడిలా అన్నాడు, 'ఓ పూజ్య గురుదేవా! నేనిప్పుడు సత్యాన్ని తెలుసుకొన్నాను, ఇప్పుడు నేను పవిత్రమై, సర్వవ్యాపకమై స్వేచ్ఛాయుతమైన, నిత్యమైన ఆత్మయని భావిస్తున్నాను. నేను ప్రశాంతంగా వున్నాను. నేను సచ్చిదానందమైన బ్రహ్మమని గ్రహించాను. చర్మ చక్షువులకు గోచరించే యీ జగత్తుకు వునికిలేదు, నేను బ్రహ్మను. మాయ నన్ను స్పృశించలేదు, నేను అవిభాజ్యమైన, స్వయంప్రకాశమైన ఆత్మను. నేను బ్రహ్మలో లీనమయినాను.



కుంభముని యిలా అన్నాడు, 'శిష్యుడు ముముక్షుత్వమునకు కావలసిన నాలుగు పంథాలలో నిష్ణాతుడయితే గురుమూర్తి వుపదేశ వాక్యములతని మనసులో నాటుకు పోతాయి. ఆ నాలుగు యేమిటంటే, ప్రశాంతంగా వుండటం, గంభీరంగా వుండటం, నిష్కామంగా, పూర్వాపరములు ఆలోచించటం, యింద్రియ నిగ్రహం - అప్పుడు నీవు సంపూర్తిగా ఆత్మ వికాశమునుపొంది, గమ్యమును చేరుకొంటావు. నీవు ఆత్మ జ్ఞానముతో ప్రకాశిస్తున్నావు.'

అప్పుడు శిఖిధ్వజుడిలా అన్నాడు, 'ఓ గురుదేవా! ముక్తులైన మహర్షులు లోక సౌభాగ్యము కోసం, స్థిరత్వము కోసము కృషిచేస్తారు. వారు మనసుతో పనులను చేయరా? మనసు లేకుండా కర్మనెలా ఆచరించగలరు? ఈ విషయాలను గురించి నాకు చక్కని వివరణ యివ్వమని వేడుకొంటున్నాను.'

కుంభముని యిలా చెప్పాడు, 'మనసు శుద్ధమనసు, అశుద్ధ మనసని రెండు విధాలుగ విభజింపబడ్డది. కోరికలను గురించిన ఆలోచనలతో నిండిన మనసు అశుద్ధ మనసు, ఏదైతే కామరహితంగా వుంటుందో అది శుద్ధ మనసు. శుద్ధ మనసును వున్నతమైన మనసని కూడా అంటారు, అశుద్ధ మనసును నీచ మనసని కూడ అంటారు. మనసే బంధానికి, మోక్షానికి కారణము మానవునకు తన మనసే, బంధ మోక్షములకు కారణము. ప్రాపంచిక విషయాలను కోరుతూ విషయాసక్తమైన మనసు, బంధమునకు దారితీస్తుంది. మనసు కోరిక

రహితమై, విషయాలపై నిరాసక్తమైతే, అదే ముక్తి, అందువల్ల మోక్షము కోసమై, సాధకుడు తన మనసును, భౌతిక విషయాలపై పరుగిడ నీయకుండా, నిరాసక్తంగా వుంటాడు.

'అశుద్ధ మనసు, అశుద్ధ వాసనలతో రజోగుణము, తమో గుణముతో నిండి వుంటుంది. శుద్ధమనసు, శుద్ధ వాసనలతో, సత్వగుణ ప్రధానమై వుంటుంది, అశుద్ధ వాసనలు పునర్జన్మకు దారితీస్తుంది. శుద్ధ మనసు, శుద్ధ వాసనలతో జనన, మరణముల నుండి విముక్తినిచ్చి మోక్షమునకు దారితీస్తుంది. ప్రాపంచిక విషయాసక్తమైన మనసు గలవారు, అశుద్ధ మనస్కులు వారు చేసిన కర్మలకు, వారు బంధితులౌతారు, ముక్తులైన మహర్షులు శుద్ధమైన లేక సాత్విక మనసుతో కార్యాచరణ చేస్తారు. వారికహంకారము లేదు కనుక, వారు కర్మ బంధితులుకారు, వారు చేసిన కర్మలకు వారు బంధితులుకారు.'

'అశుద్ధ మనసు స్థిరత్వము లేనిది. అదెప్పడూ చంచలముగా వుండి, వొక వస్తువుపై నుండి మరొక వస్తువుపైకి యెగురుతుంటుంది. అది విషయసుఖాలకై, వెంపర్లాడుతుంది. అది అనేక రకములైన బాధలు, భయాలతో నిండి వుంటుంది, శుద్ధ మనసు స్థిరంగా వుంటుంది, నిరంతరము బ్రహ్మ విచారణ చేస్తూ, పరమాత్మలో లీనమయి వుంటుంది. శుద్ధ మనసెప్పడూ విషయాసక్తము కాదు అది అన్ని రకాల భయాలు, బాధలకు సుదూరంగా వుంటుంది చలించదు.'

'అశుద్ధ మనసు సూక్ష్మమైన కోరికల సమూహము, అవే అనేక జన్మలకు దారితీస్తాయి. మనసు దాని విపరీతమైన కదలిక వలన విభిన్నమైన కోరికలకాహుతి అవుతుంది. రజోగుణము, విక్షేప శక్తి మనసు చలనానికి కారణము. ఎప్పడైతే మనసు చపలమవుతుందో, అప్పడది వొక వస్తువు (విషయము) నుండి మరొక వస్తువుపైకి పరుగిడుతుంది.

అజ్ఞాని ప్రాపంచిక విషయాసక్తుడు, అశుద్ధ మనసదుపాజ్ఞలలో వుంటాడు, ఆ వ్యక్తి అశుద్ధ మనసునిద్దేశించిన ప్రకారము నడుచుకొంటాడు, కాని మహర్షి లేక జ్ఞాని మనసును సంపూర్ణ అధీనంలో వుంచుకొంటాడు. అతను తన అతీంద్రియ శక్తి ఆదేశం ప్రకారము ప్రవర్తిస్తాడు.

చాకలివాడు బట్టలు మురికిని వదిలించటానికి మురికి (యిసుక)ని ఉపయోగించినట్లు, బాటసారి తన పాదంలో గుచ్చుకొన్న ముల్లును, ముల్లుతో తీసి వేయగలిగినట్లు, అశుద్ధ మనసును శుద్ధమైన మనసుతోనే సంహరించాలి.

- సశేషం

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**నవంబర్ 2017**

01 బుధ - క్షీరాబ్ధి ద్వాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

03 శుక్ర -గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన, సాయంత్రం 6గం.లకు జ్వాలాతోరణం, శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఊరేగింపు. చాతుర్మాస్యదీక్షా పరి సమాప్తి.

కార్తీక బహుళ తదియ నవంబర్ 06 సోమవారం నుండి కార్తీక బహుళ దశమి నవంబర్ 13సోమవారం వరకు శ్రీసద్గురుదేవుల నవవింశతి (29వ) వార్షిక పుణ్యారాధన మహోత్సవాలు.

06-11-2017 సోమ : ఉదయం 8-19 ని॥లకు పూజ్యశ్రీ మాతాజీ వారిచే సాప్తాహ్నిక దీక్షా సంకల్పము, అఖండజ్యోతి ప్రజ్వలనము, పంచయజ్ఞ విధులతో దీక్షా ప్రారంభము. రాత్రి 7గం॥లకు శ్రీ సద్గురు దేవుల పుణ్యారాధన.

10-11-2017 శుక్ర : రాత్రి 7గం॥లకు శ్రీ సద్గురు దేవుల ఊంజల సేవ.

11-11-2017 శని : రాత్రి 7గం॥లకు రథోత్సవము.

12-11-2017 ఆది: సాయంత్రం 6గం.లకు దీపోత్సవం, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుదేవుల పుణ్యారాధన.

13-11-2017 సోమ : శ్రీ గురుదశమి- తె. జా 3గం॥లకు శ్రీ సద్గురు దేవులకు రుద్ర నమక, చమక సహిత మహాభిషేకము, ఉదయం 7గం॥లకు సామూహిక సద్గురు పూజలు,10 గం॥లకు శ్రీసద్గురుపాదపూజ. దీక్షా విరమణ. హోమము,శ్రీ సద్గురు మండల దీక్షా విరమణ. రాత్రి 7గం.లకు నగరోత్సవం.

16 గురు - మాస శివ రాత్రి, పావులూరులో ఏకాహం.

18 శని - అమావాస్య

24 శుక్ర - శ్రీ సుబ్రహ్మణ్య షష్టి.

29 బుధ - గీతా జయంతి, ఉదయం 9॥ గంలకు శ్రీమద్భగవద్గీత పారాయణ.

**డిశంబర్ 2017**

03 ఆది -పౌర్ణమి, శ్రీ సద్గురుదేవులు స్వస్వరూపులయిన ఆంగ్ల దినము - శ్రీదత్తాత్రేయ జయంతి. శ్రీ సద్గురు పాద పూజ.

12 మంగ - శ్రీ గురు దశమి,- సత్సంగం, శ్రీ సద్గురు పాదపూజ.

16 శని - శని త్రయోదశి- మాస శివ రాత్రి. పావులూరులో ఏకాహం, ధనుర్మాస ప్రారంభం.

18 సోమ - అమావాస్య.

.25 సోమ - క్రిస్మస్ - శ్రీసద్గురుపాదపూజ.

29 శుక్ర - ముక్కోటి ఏకాదశి, ఉత్తరద్వార దర్శనము; శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

'ధ్యానము అంటే ఏమిటి? దానివలన ప్రయోజనం ఏమిటి?' అన్న ప్రశ్నలు సాధకులందరి మదిలోనూ మెదులుతాయి. 'ధి' బుద్ధి యొక్క యానము అంటే దాని గతి, లేదా దిశ నిర్దేశించుటయే ధ్యానము అని శాస్త్రాలు చెబుతున్నాయి. అయితే బుద్ధి ఉత్తేరణ చెందాలన్నా, లేక వికాసవంతం అవ్వాలన్నా సద్గురుమూర్తి అనుగ్రహము ఆవశ్యకము. సద్గురుమూర్తి యొక్క అనుగ్రహభాషణ శ్రవణం చేయటం



వలన సాధకునిలో శ్రద్ధ కలుగుతుంది. శ్రద్ధ అనేది గురుప్రసాదితము. శ్రద్ధ ద్వారా బుద్ధి వివేకవంతమై మనస్సని వికాశవంత మవ్వటానికి ప్రేరణ చేస్తుంది. మనస్సు విచారణ ప్రారంభించిన క్షణమే ధ్యాన ప్రక్రియగా పరిగణింప బడుతుంది. విచారణలో లేని మనస్సు విక్షేపము చెందుతుంది. ప్రాపంచిక వ్యవహారాలలో మునిగి వుంటుంది. తత్ఫలితంగా ఇంద్రియాలు అదుపు తప్పుతాయి. కాబట్టి ధ్యానానికి అంతరాయం కలుగుతుంది.

ధ్యానానికి మనస్సు ప్రధానము. ఇంద్రియాలన్నీ మనస్సు ఆధీనానికి రావాలి. ఆ క్షణమే ధ్యానానికి సరియైన సమయం. ధ్యానానికి ఎంత కాలం ఉపయోగించావు అన్నది ముఖ్యం కాదు. ధ్యానంలో ఎన్ని క్షణాలు మధురానుభూతిని పొందావు అన్నది ముఖ్యము.'జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణి' అని భగవద్గీత బోధిస్తే, సద్గురుదేవులు 'ధ్యానాగ్ని దగ్ధ కర్మాణి' అని ప్రబోధించేవారు. ధ్యానం ద్వారా ఉత్పన్నమైన అగ్నికి సాధకునిలో వున్న కర్మయావత్తు దగ్ధం అవుతుందని తెలియజేస్తోంది.

నిజమైన ధ్యానము అంటే శ్రద్ధగా గురుబోధను శ్రవణం చేయటం ద్వారా బుద్ధి మనస్సులో లయించి, మనస్సులో మననము, లేక విచారణకి ప్రేరణ కలగటమే ధ్యానానికి సంకేతము. ఆ క్షణమే మనస్సు నిశ్చలమై ఇతర విషయాదులకు చలించక మనోలయం అవుతుంది. ఆ స్థితి ధ్యాన సమాధి. ఆ క్షణంలో ఏ రకమైన భావనా ఉండదు. అది అభావ స్థితి. ధ్యానం అనేది ఒక ఆసనంలో కూర్చుని సమాధి స్థితిని పొందేదిగా భావించరాదు. ధ్యానం దేహం ఏ స్థితిలో వున్నా, మనస్సు

ద్వారా సాధించే ప్రక్రియ. ధ్యానం కేవలం క్రియ మాత్రమే. దాని ద్వారా మోక్షము లేక ముక్తిని పొందాలని అభిలషించుటం అంత వివేకవంతమైన ఆలోచన కాదు. ధ్యానము ద్వారా మనస్సును నియంత్రించి, క్షాళన చేసుకుని, కర్మలకు దారితీసే వాసనలను రహితం చేసుకుని, మనస్సు బంధ విముక్తి పొందాటనికి తోడ్పడే క్రియగా గుర్తించాలి.

బంధ విముక్తి పొందిన మనస్సు ఆత్మలో లయమవుతుంది. అది మనోలయము. మనోలయమే ముక్తి. ఆ స్థితిలో సంకల్ప వికల్పాలు వుండవు. ఈర్ష్య అసూయలుండవు. భేదబుద్ధి ఉండదు. అక్కడ సత్యం, శాంతి, దయ, ప్రేమలకు మాత్రమే స్థానము. అదే జీవన్ముక్త స్థితి. ఆ సాధకునికి తన పునరావృత్తి లేదు. ఆ స్థితిని సాధించిన సాధకుని తన ఆనందాశ్రువులతో అభిషేకిస్తానని గురుదేవులు అనేకసార్లు చెప్పారు. అదే ఆయన ఆశ.

## పెదనింద్రకాలను శాఖలో కార్యక్రమాలు

నవంబర్ 2017

03 శుక్రవారం- గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన(చతుర్మాస్య దీక్ష పరి సమాప్తి)

13 సోమవారం - శ్రీ గురు దశమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

డిశంబర్ 2017

03 ఆదివారం -పౌర్ణమి(శ్రీ దత్తాత్రేయ జయంతి) శ్రీసద్గురుదేవులు స్వస్వరూపులయిన ఆంగ్ల దినము - రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

12 మంగళవారం - శ్రీ గురుదశమి -రాత్రి 7 గం॥లకు శ్రీ సద్గురు పాదపూజ.

16 శుక్రవారం నుండి ధనుర్మాస ప్రారంభం. - నెలరోజులు ఉదయం 5గం.లకు శ్రీసద్గురుపాదపూజ; ; నగరసంకీర్తన. తిరుప్పావై ముకుందమాల పారాయణ.

# బాబూజీతో అనుభవాలు

- దాసరి దేవళ్ళు

సమర్థ సద్గురు శ్రీబాబూజీ మహరాజ్, మరికొందరు భక్తులతో కలసి, సుమారు 1970 ఆ ప్రాంతంలో నాకు అరసవిల్లి పుణ్యక్షేత్రాన్ని దర్శించే భాగ్యం కలిగింది. అందరం దైవ దర్శనం చేసికొని తిరిగి సత్రం చేరుకున్నాం. వచ్చిన భక్తులందరికి భోజనం ఏర్పాట్లు చేసే బాధ్యత నాది కాబట్టి, సంచీ తీసుకుని, కూరలు తేవడానికి బయలుదేరాను. అల్లంత దూరాన కోనేటి తీరాన నిలబడి వున్న శ్రీబాబు నన్ను చూసి, చేత్తో తన వద్దకు రమ్మనమని సైగ చేశారు. నేను త్వర త్వరగా నడుస్తూ బాబు దగ్గరకు చేరుకున్నాను.



"ఎక్కడకి వెడుతున్నావు?" అన్నారు బాబు నన్ను. 'కూరలు తేవడానికి బజారుకు' అని సమాధానం చెప్పాను. "అలాగా! మంచిది" అన్నారు బాబు. అలా అంటూనే నన్ను గుండెలమీద చెయ్యి పెట్టి కోనేటి లోకి తోసేశారు. హఠాత్తుగా అనుకోకుండా ఇలా జరిగేసరికి, బిత్తరపోయి ఎలాగో నీళ్ళలోనుండి తడిసిపోయిన బట్టలతో బయటకు వచ్చాను. అప్పటి దాకా నేను బాబును ఒక స్నేహితునిగా, ఒక హితునిగా మాత్రమే చూస్తున్నాను. కానీ ఇంకా ఆయన్ను సర్వజ్ఞునిగా సర్వాంతర్యామిగా తెలుసుకోలేదు. చనువుగా ఆయన దగ్గరకు వెళ్ళి, 'ఇదేమిటి బాబూ!' అన్నాను. "అబ్బే ! ఏం లేదులే" అంటూనే మళ్ళీ నన్ను నీళ్ళలోకి తోసేశారు. ఈసారి నీళ్ళల్లో వెల్లకిలా పడిపోయాను. అసలే ఈత రాదు నాకు. అబ్బా ఇదేమి మోటు సరసం అనిపించింది

నాకు మనస్సులో. ఎలాగో కాలూ చెయ్యి కూడదీసుకుని లేచి బయటకు వచ్చాను. 'బాగానే ఉంది బాబూ' అన్నాను. ఎక్కడో మనస్సులో అలా చేసినందుకు కోపం వుండివుండవచ్చు నాకు. "ఆహా! అలాగా!" అంటూ ముచ్చటగా మూడోసారి మళ్ళీ నన్ను నీళ్ళలోకి నెట్టేశారు బాబు.

ఈసారి ఇంకా లోతుగా అడుగంటా వెళ్ళిపోయాను. ఈత రాక నీళ్ళు ముక్కులోకిపోయి ఉక్కిరి బిక్కిరి అయిపోయాను. ప్రక్కనే ఊబి లాగ ఉంది. అందులోకి జారిపోయేలాగ ఉంది నా పరిస్థితి.

ఆ పరిస్థితిలో నేను ఇహ విడవకుండా 'బాబూ! బాబూ! రక్షించండి! నన్ను కాపాడండి!' అని ప్రార్థించాను. శరణాగత రక్షకుడైన బాబు వెంటనే తన గ్లాస్కో పంచె విప్పి నీళ్ళలోకి విసిరారు. నీళ్ళలోకి ఎంతో లోతుకుపోయిన నాకు ఆ పంచె కొంగు అందింది. అది పట్టుకుని బ్రతుకు జీవుడా! అని గట్టుమీదకు వచ్చాను. ఆయాస పడుతూ బాబు దగ్గరకు వెళ్ళి 'ఎందుకు బాబూ! ఇలాచేశారు? నన్ను చంపేద్దామనే?' అని అడిగాను.

శ్రీబాబు వెంటనే "అయ్యయ్యో! నిన్ను నీళ్ళలోకి తోసి చంపేస్తే మీ అన్నయ్యలు అందరూ నా మీదకు కఱ్ఱలు తీసుకుని రారూ? అదికాదు కానీ, నీళ్ళల్లో మునిగిపోతున్నప్పుడు నువ్వు ఏమని తలచుకున్నావో చెప్పు" అన్నారు. 'మిమ్మల్నే ప్రార్థించాను బాబూ రక్షించమని మీ స్మరణే చేశాను' అన్నాను. "అదిగో అదే కావలసినది. అంత్యకాలంలో నామస్మరణ మీద మనస్సు నిలుస్తుందా లేక ధనధాన్యాలు, భార్యాబిడ్డల మీద నిలుస్తుందా అని పరీక్షించడానికే ఇలా చేశాను. అంత్యకాలంలో భగవంతునిపై మనస్సు నిలిపిన జీవునికి ముక్తి కలుగుతుంది. భవసాగరం నుంచి విముక్తిని పొంది పునర్జన్మ లేని పరమపదాన్ని పొందుతాడు. ఇది గుర్తుంచుకో" అన్నారు శ్రీబాబు. ఈవిధంగా అనుభవ పూర్వకమైన పాఠాన్ని నేర్పి నన్ను ధన్యుణ్ణి చేశారు శ్రీబాబు.

# శ్రీ కృష్ణ కర్ణామృతము

- సుశీలా ప్రసాద

**తృతీయాశ్వాసము 33వ, శ్లో॥ -**

**సాష్టాఙ్గపాత మభివన్ద సమస్త భావైః।**
**సర్వాన్ సురేన్ద్ర నికరానిద మేవ యాచే।**
**మ్దస్మితార్ద్రమధురానన చన్ద్రబిమ్బే।**
**నన్దస్య పుణ్యనిచయే మమభక్తి రస్తు॥**

తాత్పర్యము- అష్టాంగములు, క్రిందపడునట్లుగా సకలములైన దేవతా శ్రేష్ఠుల సమూహములను నమస్కరించి, సర్వవిధములచేత సరసమై, సుందరమై, చంద్రబింబమును బోలినమోముగల నంద గోపకుని యొక్క పుణ్యరాశి యందు (అనగా నందుడు చేసిన పుణ్యమునకు ఫలముగా అవతరించిన శ్రీకృష్ణుని యందు నాకు భక్తి కలుగుగాక!)



ఈ రోజు చిన్ని కృష్ణుని పుట్టినరోజు పండుగ అని తల్లి చెప్పగా వింటున్నాడు కొడుకు 'అందుకని కృష్ణునికి పూజచేసి, పళ్ళు, పాలు, వెన్న, కొబ్బరికాయ అన్నీ నివేదన చేసి స్వామికి సాష్టాంగ నమస్కరిస్తున్నాను' అన్నది తల్లి. 'సాష్టాంగమంటే ఏమిటమ్మా?' అన్నాడు కొడుకు.

'సాష్టాంగంగా నమస్కరించి, నా కోరిక విన్నవించు కుంటున్నాను' అన్నది ఆ తల్లి. ఇలాగ దేవతలందరికి నమస్కరించి అన్ని విధాల యాచిస్తున్నాను.

'ఏమిటి కోరుకుంటున్నావు?' అన్నాడా కొడుకు.

'చిరునవ్వుచేత, సుందరమై, చంద్రబింబము వంటి ముఖము గలవాడు, నందగోపుని యొక్క పుణ్యరాశి, చేసిన పుణ్యమునకు ఫలముగా అవతరించిన శ్రీకృష్ణుని యందు నాకు భక్తికలుగుగాక!!' అని.

# హుయికే గురునిష్ఠ

- రమణ ప్రసాద్

బోధిధర్ముడు పల్లవ దేశపు రాకుమారుడు. బౌద్ధమత గురువైన ప్రశాంతర వద్ద బుద్ధ మతాన్ని స్వీకరించాడు. భారతదేశం నుండి బౌద్ధమతాన్ని చైనాకి వ్యాపింపజేసిన భారతీయ భిక్షువు బోధిధర్ముడు. ఆయన అక్కడకు వెళ్ళి అతి కష్టమైన చైనా భాషను నేర్చుకొన్నాడు. అప్పుడే కదా తను బౌద్ధమతం గురించి ప్రజలకు తెలియజేయ గలిగేది. ఆ దేశపు రాజు "ఊఆఫ్ లియాన్". ఆయన బోధిదర్ముడిని పిలిచి,"నేను బౌద్ధ మందిరాలు కట్టించాను, ఎన్నో దాన ధర్మాలు చేశాను, ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నాను, ఇంకా ఎన్నో జనహిత కార్యాలు చేశాను. అందువల్ల నాకు ముక్తి వస్తుందా?" అని అడిగాడు. ' ముక్తా?'నువ్వు నరకానికి వెళతావు" అని నిర్భయంగా అన్నాడు బోధిదర్ముడు. రాజుగారికి చాలా కోపం వచ్చింది. నువ్వు నా కళ్ళకు కనిపించకు. వెంటనే దేశం విడిచి వెళ్ళిపో" అని ఆజ్ఞాపించాడు. "అటువంటి గర్విష్ఠి, మూర్ఖుడు అయిన రాజు బౌద్ధ మతవ్యాపకానికి ఏమి సహాయం చేస్తాడు?" అనుకున్నాడు



బోధిధర్ముడు షావలిన్ అనే నగరంలో ఒక కొండ గుహలోకి వెళ్ళి గోడకు ఎదురుగా తొమ్మిదేళ్ళు తపస్సు చేశాడు. ఈ విషయం తెలిసిన వారు ఆయన దగ్గరకు వచ్చి, "మీరు మాకు బోధించండి" అని వేడుకొన్నారు. అజ్ఞానం చేత కళ్ళు. చెవులు మూసుకుపోయి. అహంకారం వాసనలు నిండిన సంసారి జ్ఞానం పొందటానికి అధికారి కాలేడు. ఆ కారణంచేతనే వారికి తన విముఖత చూపించాడు.

ఇలా తొమిమిదేళ్ళు గడిచాక "దాజ హుయికే" అనే సాధకుడు ఆయన వద్దకు వచ్చి "నన్ను మీ శిష్యునిగా స్వీకరించండి" అని ప్రార్థించాడు. "నీలో ఏ సద్గుణాలు ఉన్నాయి? ఏ తెలివి తేటలు ఉన్నాయి? శిష్యుడిగా స్వీరించటానికి అర్హుడివి కావు" అని తిరస్కరించాడు. అయినా హుయికే నిరీక్షణ చేశాడు. అలా రోజులు, వారాలు, నెలలు

గడిచాయి. బోధిదర్ముడినించి జవాబు లేదు. చలికాలం వచ్చింది. - 20 డిగ్రీలకు టెంపరేచర్ దిగించి. హుయికే మోకాలిదాకా మంచు గడ్డకట్టుకుపోయింది. పెనుగాలులు, తుఫానులు వచ్చినా లెక్క చేయకుండా నిరీక్షిస్తూనే ఉన్నాడు హుయికే. ఆయన చేసిన నిరీక్షణ జ్ఞానం కోసం కాదు. గురుదేవుడు తనను శిష్యుడిగా స్వీకరించాలి అనే పట్టుదల. అదే తపస్సు. ఈ కాలం శిష్యులలో కాగడా వేసి వెతికినా అలా తపస్సు చేసేవారు కనిపించరు. వారు క్రోధ, ద్వేషాలతో నిండి ఉంటారు. అన్ని వస్తువులలాగా జ్ఞానం పొందవచ్చు అని భావిస్తారు.

ఒకరోజు హుయికే ఇలా అన్నాడు," ఈ రోజు మీరు నన్ను స్వీకరించకపోతే ఇప్పుడే కత్తితో నా చేతిని ఖండించుకుంటాను"అన్నాడు. బోధిధర్ముడు వెను తిరిగి చూడలేదు. హుయికే తన చేతిని ఖండించుకున్నాడు. రక్తం మంచు నీళ్ళతో కలిసి బోధిదర్ముడి పాదాలను తాకింది. బోధిధర్ముడు వెనక్కి తిరిగి హుయికేను చూశాడు. విశాలమైన శరీరం. పెద్ద గడ్డం, దడుసుకునేటట్లుగా పెద్ద కళ్ళు. "నిన్ను నా శిష్యుడిగా స్వీరిస్తున్నాను" అన్నాడు. తపస్సు, వైరాగ్యం, అభ్యాసం, జ్ఞానం పొందాలనే తీవ్ర ఇచ్ఛ - ఈ నాలుగూ లేనివాడు శిష్యునిగా రాణించలేడు.

బోధిదర్ముడు. హుయికే -ఈ ఇద్దరూ బౌద్ధమతాన్ని చైనాలో వ్యాపింప చేశారు. హుయికే పేరును షెన్‌జ్ఞాన్‌గా మార్చాడు. బోధిధర్ముడు షావలిన్ అనే నగరంలో శిష్యులను చేర్చుకుని వారిని మానసికంగా, శారీరికంగా తీర్చి దిద్దటానికి "కుంగ్‌ఫూ"విద్యలో తరిఫీదు చేశాడు. వారిరువురూ తమ శిష్యులకు నాలుగు ధర్మాలు బోధించారు:

1.To be undisturbed by suffering;
2.Acceptone's circumustances and be unmoved by good and bad fortune;
3.Be without attachment or desire;
4.Govern one's actions based on understanding the emptiness or non substantiality of all things.

దానినే "జెన్ ఫిలాసఫీ "అంటారు. కష్టాలకు కుంగిపోకు; పరిస్థితులను అర్థం చేసుకో మంచి జరిగినా, చెడు జరిగినా కలత చెందకు; వాసనలను త్యజించు; అంతా శూన్యమని, ఇతరులు చేసే వాటిలో ఏ మాత్రం విలువ లేదని తెలుసుకో. వారు వ్యాప్తం చేసిన బౌద్ధమతాన్ని చైనాలో "చాన్ "అని జపాన్‌లో "జెన్" అని అంటారు.

# శ్రీ పరమానందయ్య శిష్యులు

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

గురువుగారు ఎంత లేపినా లేవలేదు. ఆయనను మోసుకు పోదామని, అడుగులు చప్పుడు కాకుండా అరికాళ్ళకు నూనె రాసుకుని దేవుడిని ప్రార్థిస్తూ ఏటిలోకి దిగారు. ఎలాగైతేనేం... ఏరుదాటి అవతలి ఒడ్డు చేరారు.



ఏరు దాటిన సంబరంలో గురువుగారిని క్రింద పడేశారు. కొంతసేపు గంతులు వేశారు. అప్పుడొకడు "ఆగండిరోయ్! అందరూ వరుసగా నిలబడండి" అన్నాడు. వారు "ఎందుకు?"అన్నారు. "అందరం యివతలి ఒడ్డుకు వచ్చామో లేదో అని." మనం పన్నెండుగురం, గురువుగారితో పదముగ్గురం ఉండాలి" అని ఒకడు లెక్కెట్టాడు. లెక్కకి పదకొండు మంది వచ్చారు. మనలో ఒకడు తగ్గాడురోయ్" అని గావుకేక పెట్టాడు. "మరి అతడేమయ్యాడు?" "ఏరు మింగేసిందన్నమాట" ఆ మాట విని అందరూ భోరుమని ఏడుస్తూ, "అన్యాయంగా ఇది మనలో ఒకడిని పొట్టన పెట్టుకుంది. దీనిని ఏంచేసినా పాపం లేదు" అని శాపనార్థాలు పెట్టారు.

ఇంతలో ఒక రైతు అక్కడికి వచ్చాడు. "మీరేంచేస్తున్నారిక్కడ? అని అడిగాడు. "లెక్క తేలక కొట్టుకుంటున్నాం" అని సమాధానమిచ్చారు. "ఏమిటా లెక్క?" "ఏరు దాటుతుంటే మాలో ఒకరిని ఏరు మింగేసింది. ఆ రైతుకి వీళ్ళ తెలివితేటలపై అనుమానం వచ్చింది అప్పుడు ఆ రైతు వాళ్ళను మళ్ళీ లెక్క పెట్టమన్నాడు. లెక్కకు పదకొండు మందే వచ్చారు. రైతు వాళ్ళను ఆట పట్టించాలని, " నేనెవరిని?" అనడిగాడు.

"మీరు రైతు"

"కాదు"

"యముడివి" అన్నాడొక శిష్యుడు.

"కాదు"

"అయితే నువ్వే చెప్పేసెయ్"

"ఆశ! ఊరికే చెప్పేస్తానా?"

"మరేమిస్తే చెబుతావు?"

"మీ మూటల్లో ఒకటిస్తే చెబుతాను"

"మనం అన్నీ తెలుసుకోవాలని చెప్పారు కదారా గురువుగారు? అందుచేత ఈ మూట ఇచ్చైనా సరే ఇతనెవరో తెలుసుకుందాం" అని ఒక మూట ఇచ్చి,"ఇప్పుడు చెప్పు నీవెవరివి?" అనడిగారు.

రైతు గాంభీర్యంగా మొహం పెట్టి,"నేను రైతు వేషంలో ఉన్న మాంత్రికుడిని. అంతే కాదు భూత పిశాచాలను పారద్రోలే భూతవైద్యుడిని కూడా!" అన్నాడు. "అయితే, నువ్వీ ఏరు మింగేసిన మావాడిని తెప్పించగలవా? అని సవాలు చేశాడొక శిష్యుడు.

"ఓ! కాని కొంచెం ఖర్చవుతుంది" అన్నాడు రైతు. " ఎంత? ఒక మూటేనా? మనిషి కంటె డబ్బు ప్రధానం కాదు - అని మా గురువు గారెన్నోసార్లు చెప్పారు. ఇదుగో మూట. మా వాడిని తెప్పించు" అన్నాడా శిష్యుడు.

అప్పుడా రైతు "ఓం హ్రీం క్లీం భూం... అంటూ కరత్రో నేలమీద ఒక గీత గీసి, "మీరొక్కరొక్కరూ ఈ గీత దాటండి. దాటుతూ,ఒకటి, రెండు... అని లెక్క పెడతూ దాటండి. అన్నాడు. చివరివాడు "పన్నెండు" అన్నాడు.

" చూశారా! మీవాడిని తెప్పించేశాను"అన్నాడు. వాళ్ళ ఆశ్చర్యానికి అవధులు లేవు. "మీరు ఏరు మింగేసినవాడిని తెప్పించిన ఘనులు. మీకేమిచ్చినా మా ఋణం తీరదు. చంద్రునికో నూలుపోగు. మా ఈ చిరు కానుక తీసుకుని మమ్మల్ని ధన్యుల్ని చేయండి" అని మిగిలిన రెండుమూటలు ఇచ్చి నమస్కరించారు. రైతు వెళ్ళి పోయాడు.

ఇంతలో గురువుగారు లేచారు. మూటలు కనిపించలేదు. "ఏమయ్యాయి?" అని అడిగారు గురువుగారు. శిష్యులు జరిగిందంతా చెప్పారు. శిష్యుల తెలివి తక్కువతనానికి నెత్తీ నోరూ కొట్టుకున్నారు గురువుగారు.

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## భీమవరం తాతయ్యగారితో శ్రీబాబు

(గత సంచిక తరువాయి) - విజయేశ్వరానంద ప్రసాద్

రాను రాను, అలా వచ్చే అతిథులు బంధువుల కంటె అన్యోన్యంగా యింట్లో మెలుగుతూ, అన్ని పనులలోనూ సహాయపటడము, శ్రీబాబు యెడల వారికి ఉన్న భక్తి ప్రపత్తులు, శ్రీబాబు వారికి ఎంతో ఆత్మీయులైనట్లుగా వారిలో ప్రతి ఒక్కరితోనూ ప్రేమామృతాన్ని వర్షిస్తూ సంభాషించే తీరు, ఆ సంభాషణల రూపంలో పరమ నిగూఢములైన వేదాంత రహస్యాలను, సులువైన సాధన మార్గాలను తేనె పాకం వంటి తియ్యని పలుకులతో అందించే వైనము, శ్రీబాబు అనుగ్రహం వలన తమ సమస్యలు తీరినందుకు కృతజ్ఞతను తెలుపుకొన వచ్చిన వారితో, అదంతా జగన్మాత అనుగ్రహమేనని, తాము అమ్మ అనుగ్రహాన్ని అందరికి అందించే 'పోస్టు మాన్' మాత్రమే అని చెప్పే శ్రీబాబు మాటలలో ఉట్టి పడే వినయ వినమ్రతల వెనుక దాగి ఉన్న ఆ మహాత్ముని మహోన్నత్యము, యివన్నీ గమనించి గ్రహించగలిగిన కొలది తాతయ్యగారి మనస్సు మరింత భక్తిరస ప్లావితమై శ్రీబాబు చరణ కమల మధు పిపాసియైన మధుపంగా మారిపోయింది.



తాతయ్యగారు అన్ని సంశయాలను నిర్మూలించుకొని, నిండు మనస్సుతో శ్రీబాబు చరణారవింద సన్నిధిలో తమ జీవితమును సర్వ సమర్పణ చేసుకోవటానికి దారితీసిన అద్భుతమైన సంఘటన ఒక శివరాత్రినాడు జరిగింది. ప్రతి శివరాత్రికీ, భక్తులందరూ శ్రీబాబుని పరమశివుని రూపంగా భావించుకొని, పూల దండ వేసుకొని నమస్కారం చేసుకొనే వారు. ఆ శివరాత్రినాడు శ్రీబాబు తాతయ్య గారింట్లో ఉన్నారు. భక్తులందరూ వరుసగా వచ్చి శ్రీబాబుకు పుష్పమాలను అలంకరించి నమస్కారం చేసుకుంటున్నారు. అమ్మమ్మగారు కూడా

తాతయ్యగారితో సహా శ్రీబాబు వద్దకు వచ్చి దండ వేసుకోబోయారు. శ్రీబాబు "ఆగండి" అని, తాతయ్యగారితో "మీరు మీ తనువును, మనస్సును నాకు అర్పణ చేసుకోగలిగితేనే దండ వేసుకోండి" అన్నారు.

తాతయ్యగారు అలాగే నిశ్చేష్టులై నిలబడిపోయారు. చేతిలోని దండ చేతిలోనే ఉండిపోయింది. తనువును, మనస్సును అర్పించటమంటే ఏమిటో వారికి అర్థం కాలేదు. కొన్ని నిమిషాలు గడిచిపోయాయి. శ్రీబాబు పాదాల వద్ద కూర్చుని సేవ చేసుకుంటున్న చలపతిగారు "పాపం వాళ్లకు తనువు మనస్సు అర్పించటం అంటే ఏమిటో తెలియదు బాబూ! యిప్పుడు దండవేసుకోనివ్వండి. తరువాత వాళ్ళే తెలుసుకుంటారు" అన్నారు.

శ్రీబాబు "ఓహో! నువ్వు తను మనములను అర్పించటం అంటే ఏమిటో తెలుసుకున్నావన్న మాట! అలా అర్పించి గురుపాదం పట్టిన వారెవరూ నీవలె యిలా, గురువు అనుమతి లేకుండా తమంతట తాముగా కలుగజేసుకొని అధిక ప్రసంగం చెయ్యరని తెలియదా?" అన్నారు.

అంతలో తాతయ్యగారు స్పృహ తప్పి పడిపోయారు. ప్రక్కనున్న వారు వారిని లేవదీయబోతుంటే, శ్రీబాబు "తాతయ్యగారికి ఏమీ పరవాలేదు. కొంతసేపటికి ఆయన లేస్తారు. మీరేమీ ఆయనను కదిలించకండి" అన్నారు. అలాగే కొంత సేపటికి తాతయ్యగారు తేరుకుని లేచి కూర్చున్నారు.

అంతే! ఆ క్షణం నుంచి తాతయ్యగారిలో అనూహ్యమైన మార్పు వచ్చింది. సాష్టాంగపడి శ్రీబాబు చరణారవిందాలను ఆనంద బాష్పాలతో అభిషేకించుకొని, శిరస్సును ఆ దివ్య చరణములకు తాకించి అలాగే వుండిపోయారు.

పరమ ప్రసన్నులైన శ్రీబాబు "సరే యిక లేచి మీరిద్దరూ దండ వేసుకోండి" అన్నారు. ఆ దంపతులిద్దరూ స్వామికి ఆ పుష్పమాల రూపంలో తమ తను, మన, ధనములను సమర్పణ చేసుకున్నారు.

- సశేషం

విష్ణు కథలు

-గత సంచిక తరువాయి

# మీరాబాయి

- రమణ ప్రసాద్

మీరా తన గురువైన రోహిదాస్ వద్ద రామ తారకాన్ని ఉపదేశం పొంది ఆనందంతో గురుదేవులను ఇలా కీర్తిస్తోంది. "నా గురుదేవుల వద్ద నుంచి నేను రామరత్నమనే ధనాన్ని పొందాను. ఆ రామనామాన్ని 'ఇంత' అని వెలకట్టలేను. నాకు అట్టి అమూల్యమైన వస్తువును ప్రసాదించి నన్ను తన దరికి చేర్చుకున్నారు. ఆ నామధనాన్ని పొందటానికి ఏమీ ఖర్చులేదు. దీనిని దొంగలు దొంగిలించలేరు. సాధన చేసేకొలదీ అది పెరుగుతుందే కాని తరగదు. నా గురుదేవులు అట్టి సత్యవస్తువును అనుభవింపచేశారు. సత్ అనే నౌకను నడిపే నావికులువారే. నన్ను ఆ నౌకలో కూర్చుండబెట్టుకొని ఈ భవసాగరాన్ని అవలీలగా దాటిస్తారు. మీరా తనపై అంత కృప చూపిన తన గురుదేవుల యశస్సునుఆనందాతిరేకంతో మరల మరల కీర్తిస్తోంది.



పగ్ ఘంగుర్ బాంధ్ మీరా నాచీ రే।
మైతో అపనీ నారాయణ్‌కీ ఆపహి హోగయి దాసీ రే॥
లోగ్ క హై మీరా భయిరె బావరీ, న్యాత్‌కహై కులనాసీ రే।
బిష్‌కాప్యాలా రాణాజీనే భేజా, పీవత మీరా హాసీ రే
మీరాకె ప్రభు గిరిధర్ నాగర్ సహజ్‌మిలే అవినాసీ రే॥

ఎన్ని కష్టాలు వచ్చినా మీరా సహించింది. "నేను శ్రీమన్నారాయణుడి దాసిని. కాలికి గజ్జెలు కట్టి గిరిధరుని ముందు నే నాట్యం చేస్తాను. బంధువులు నన్ను కులనాశిని అన్నారు. ఉన్మాదిని అన్నారు. ఈ దూషణలను లెక్కచేయను.

రాణా ఇచ్చిన విషపాత్రను ఆనందంగా చిరునవ్వుతో స్వీకరిస్తే శ్యామ సుందరుడు ఆవిషాన్ని అమృతంగా మార్చాడు. నన్ను అయన కాపాడాడు."

## ధృడ నిశ్చయం

మీరా మరిది రాణా ఆమెను ఎన్నో అత్యాచారాలకు గురిచేశాడు. ఆమె మేవాడ్ వదలి వేయాల్సిన స్థితి ఏర్పడింది. కృష్ణుడు చరించిన ప్రదేశమే తన స్థానం అనుకొని బృందావనానికి వెళ్ళటానికి నిశ్చయించుకుంది. "రాణా నాపైన ఆగ్రహించి నన్ను ఏమి చేయగలడు? గోవిందుని గుణ గానం చేస్తున్న నాకు ఏమి భయం? రాణాకి కోపంవస్తే నన్ను తన దేశంలో ఉంచకపోవచ్చు. కాని హరి నా పై ఆగ్రహిస్తే? అప్పుడు నేను ఎక్కడికి వెళ్తాను? లోకులు ఏమనుకుంటారో? అనే భయం నాకెప్పుడూ లేదు. నేను నిర్భయురాలిని. రామనామం అనే నౌకను ఎక్కి భవసాగరాన్ని దాటుతాను."

"రాణాజీ! నీతో వైరం నాకెందుకు? నేను మహల్ లోని రాజభోగాలను త్యాగం చేశాను. బొట్టు, కాటుక వదిలేసాను. కాషాయి వస్త్రం ధరించాను. నాప్రభువు నీవు పంపిన విషాన్ని అమృతంగా మార్చి కరుణించాడు."

"నన్ను చంపాలని పామును పెట్టెలో పెట్టి పంపావు. దానిని మెడలో వేసుకున్నాను దానిని గిరిధరుడు ముత్యాలహారంగా మార్చివేశాడు. అప్పుడు మహల్ ఎంతోకాంతితో నిండిపోయింది. నేను శ్యామసుందరునిదాసిని నా శ్యామసుందరుడు అవ్యాజకరుణామూర్తి. నాకు ఎట్టి ఆపదా రానియ్యడు.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL